విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు
మంగళవారం 29 జులై 2025 8 పేజీలు

జిల్లాలో సమృద్ధిగా ఎరువులు

- అందుబాటులో 30,332 టన్నుల ఎరువులు
- ఎరువుల దుకాణాలు కొరత సృష్టిస్తే చర్యలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరిక

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నవేళ సమృద్ధిగా ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని.. ప్రస్తుతం 9,976 మెట్రిక్ టన్నుల యూరియా, 2,457 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,157 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 14,197 మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే ఇలా మొత్తం దాదాపు 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువులు, పురుగుమందులకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో శ్రీ కనకదుర్గ ఎరువులు, పురుగుమందుల దుకాణం, గోదాముతో పాటు మన గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా మిగతా 2లో ...

ప్రజారోగ్యం
తీరు మారేనా !

- మురుగు కాల్వలో నిలిచిన నీరు
- ప్రబలుతున్న అంటువ్యాధులు
- ఆసుపత్రులకు బారులు
- పట్టించుకోని అధికారులు

వైద్యారోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ తిరిగి మురుగు నీరు నిల్వ చేరకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు మండలకేంద్రం విస్సన్నపేటతో సహా పలు గ్రామాల్లో ప్రజలు జ్వరం, అనారోగ్య కారణాలతో ఆసుపత్రులకు బారులు తీరుతున్నారు. నివాస ప్రాంతాల సంగతి అలా ఉంచి, ప్రధాన మార్గాల సమీపంలో సైతం మురుగునీటి పారుదల వ్యవస్థ సరి లేక, వీటిని సరిచేసే నాథుడు లేకపోవటమే ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

విశాలాంధ్ర, విస్సన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాల బెడద తీవ్రమయ్యింది. మండలంలోని చంద్రుపట్ల తండా గ్రామంలో ఇంటింటికీ జ్వరాలు వ్యాపించటంతో గ్రామంలో భయాందోళన వెల్లువెత్తింది. ఈ గ్రామంలోని గిరిజనులు విజయవాడ వంటి దూరప్రాంతాలకు పయనమై వెళ్లారు. పరిస్థితి సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగుచూడటం, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావటంతో వైద్యారోగ్యశాఖ హుటాహుటిన చర్యలు చేపట్టింది. అప్పటి కప్పుడు గ్రామంలో విచారించటంతోపాటు, వైద్యపరీక్షలు నిర్వహించి, ఎవరూ విషజ్వరాల బారిన పడలేదని, ఎవరూ భయాందోళనకు గురి కావద్దని ప్రకటించారు. మరోవైపు మండలవ్యాప్తంగా గ్రామాల్లో పారిశుద్ధ్య, అవగాహన చర్యలను వేగవంతం చేశారు. ప్రజలు అవగాహనారాహిత్యంతో మిగతా 2లో ...

ధర్మస్థల హత్యోదంత ఘటనలో దర్యాప్తు
వేగవంతం చేయాలి

నిందితులను కఠినంగా శిక్షించాలి : మహిళా సమాఖ్య గుంటూరు జిల్లా కార్యదర్శి కుమారి డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల హత్యోదంత ఘటనల దర్యాప్తు వేగవంతం చేయాలని, నిందితులను అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య గుంటూరు జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి డిమాండ్ చేశారు. సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గుంటూరు నగరంలోని మల్లయ్యలింగం భవన్ నుంచి భగత్ సింగ్ విగ్రహం వరకు సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రెంటాల కుమారి మాట్లాడుతూ గత 20 రోజులుగా వెలుగులోకి వస్తున్న మిగతా 2లో ...

తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ట్వీట్లు చేస్తూ రాష్ట్రం మీద రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద మొసలి కన్నీరు కారుస్తున్న జగన్మోహన్‌రెడ్డి మీరు చేసిన ఘనకార్యాలతోనే ఈరోజు రాష్ట్రం ఇంత దినస్థితిలో ఉందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.
-వివరాలు 4లో...

సెప్టెంబర్ 22 నుంచి ఇంద్రకీలాద్రిపై
దసరా మహోత్సవాలు

11 రోజుల పాటు వైభవంగా ఉత్సవాల నిర్వహణ : ఆలయ ఈవో శీనానాయక్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో కనకదుర్గమ్మ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వీకే శీనానాయక్ తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి మిగతా 2లో ...

పీ4ను పూర్తి చేయాలి

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమానికి సంబంధించి గ్రామ సభలు, దాతల మ్యాపింగ్, నీడ్ అసెస్మెంట్ సర్వేను సకాలంలో పూర్తి చేయటానికి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ మినీ సమావేశం మందిరం నుంచి కలెక్టర్ నాగలక్ష్మి పీ4 కార్యక్రమం, హౌసింగ్, ఉపాధి హామీ పథకం, గ్రామ వార్డు సచివాలయాల సర్వే కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో గుర్తించిన బంగారు కుటుంబాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు దాతలతో మ్యాపింగ్ అగష్టు 10వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాకలు నిర్మాణం, పశువుల దాణా సాగు, ఉద్యాన పంటల సాగుకు గ్రామాల వారీగా ఎంపీడీవోలు వెంటనే ప్రతిపాదనలు అందించాలన్నారు. సమావేశంలో సీఈఓ శేషశ్రీ, హౌసింగ్ పీడీ ప్రసాదు, డీటీఓ సాయికుమార్, డ్వామా పీడీ శంకర్ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ప్రజారోగ్యం తీరు మారేనా !

సాధారణ జ్వరం బారిన పడినా, ప్రైవేటు పరీక్షలు, వైద్యశాలలకు వెళ్లి, రూ.వేలు, లక్షల్లో నష్టపోతున్నారు. ప్రధాన గ్రామమైన విస్సన్నపేట ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగుకాలువ వ్యవస్థ సక్రమంగా లేదు. ఈ విషయాన్ని గతం నుంచి స్థానికులు ఫిర్యాదులు చేయగా, సుమారు ఏడాది క్రితం స్థానిక శాసనసభ్యుడు పరిశీలించి, డ్రైనేజీ వ్యవస్థను సరి దిద్దబోతున్నానంటూ హామీ ఇచ్చారు. నాటి నుంచి నేటి వరకు ఈ హామీ అమలుకు నోచుకోలేదు. మరోవైపు వర్షాలు ప్రారంభం కావటంతో మురుగుకాలువల్లో పేరుకుపోయిన నీరు, వర్షపు నీటితో కలసి పలు ప్రాంతాల్లో నివాసప్రాంతాల్లోకి చేరుతోంది. స్థానిక ప్రధాన రహదారిలో సైతం శ్రీరామ్ థియేటర్ సమీపంలో వర్షం వచ్చిన ప్రతిసారీ ప్రధాన రహదారి మోకాలి లోతు మురుగు, వర్షపునీటితో నిండిపోతోంది. మండలపరిషత్తు, రెవిన్యూ, పోలీసు కార్యాలయాల సమీపంలో పరిస్థితి మరింత దారుణంగా ఉండగా, ఈ ప్రాంత వాసులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటంలేదని వాపోతున్నారు. అంబేడ్కర్ కూడలి సమీపంలో కట్టిన ఒక అపార్ట్మెంట్ నుంచి మలమూత్ర వ్యర్థాలను సైతం నిలిచిన ఈ మురుగునీటిలోకి వదులుతున్నారని ఇక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా త్వరితగతిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

ధర్మస్థల హత్యోదంత ఘటనలో దర్యాప్తు వేగవంతం చేయాలి

కర్ణాటక రాష్ట్రంలోని మంజునాథ దేవాలయం ధర్మస్థలంలో వందలాది మంది యువతులు, మహిళలపై దారుణమైన అత్యాచారం, హత్యోదంతం ఘటనలు భయానకంతో పాటు తీవ్రమైన ఆవేదనను, ఆందోళనను కలిగిస్తున్నాయని చెప్పారు. ఈ హత్యోదంత పరంపర మనసును కలిచివేస్తుందని, ఆశ్రమాల పేరుతో, ఆలయాల పేరుతో ఆధ్యాత్మిక చింతన పేరుతో, భక్తి పేరుతో మహిళలను వంచిస్తూ, సమాజంలో పెద్ద మనుషులుగా మతగురువులుగా, చెలామణి అవుతూ మహిళల మాన ప్రాణాలను హరించివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బేటీ బచావో, బేటీ పడావో అనే బీజేపీ నినాదం అమ్మాయిలని అనుభవించండి, చంపండి, పూడ్చి పెట్టండి.. అనుకునే విధంగా ఉందని ఆరోపించారు. నగర కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ఈ ఉదంతాన్ని బయటపెట్టిన పారిశుద్ధ్య కార్మికుడు విజిల్ బ్లోయర్‌కు అతని కుటుంబానికి రక్షణ కల్పించాలని, నిందితులు సాక్ష్యాలను నాశనం చేయకుండా ఉండేలా మృతదేహాలను వెంటనే వెలికితీసేందుకు ఆదేశాలు ఇవ్వాలని, తప్పిపోయిన బాలికల తల్లిదండ్రుల, కుటుంబసభ్యులు, సాక్ష్యం చెప్పడానికి వచ్చే వారందరికీ రక్షణ, భద్రత, మద్దతు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరమ్మ, విజయలక్ష్మి, ఆకిటి సుశీల, శివమ్మ, అంకమ్మ, దేవిక తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 22 నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలు

ఇంద్రకీలాద్రిపై నిర్వహించనున్న దసరా మహోత్సవాల నిర్వహణపై సోమవారం కార్యనిర్వహణ అధికారి వీకే శీనానాయక్, వైదిక కమిటీ సభ్యులు, వేదపండితులతో కలిసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలకు సంబంధించి శుభ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర దసరా మహోత్సవాలను సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించాలని వైదిక కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద్ శర్మ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు 11 రోజులు 11 అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తారన్నారు. 22వ తేదీన ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నాడు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని.. 23వ తేదీన శ్రీ గాయత్రీ దేవి, 24వ తేదీన శ్రీ అన్నపూర్ణాదేవి, 25వ తేదీన శ్రీ కాత్యాయని దేవి, 26వ తేదీన శ్రీ మహాలక్ష్మీ దేవి, 27వ తేదీన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 28వ తేదీన శ్రీమహాచండీ దేవి, 29వ తేదీన మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతీదేవి, 30వ తేదీన శ్రీ దుర్గాదేవి, అక్టోబర్ 1న శ్రీ మహిషాసురమర్దినీ దేవి, అక్టోబర్ 2న విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారని వివరించారు. మూలా నక్షత్రం రోజున రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. అక్టోబర్ 2వ తేదీన విజయదశమి రోజున ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణా నదిలో తెప్పోత్సవం జరుగుతుందన్నారు. ఏటా మాదిరిగానే అర్చక సభలు, వేద సభలు నిర్వహిస్తామని, ప్రతిరోజు నగరోత్సవం జరుగుతాయని శివ ప్రసాద్ శర్మ, ఆలయ స్థానాచార్య, వైదిక కమిటీ సభ్యులు వివరించారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద్ శర్మ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు 11 రోజులపాటు 11 అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తారన్నారు. మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు, వైదిక కమిటీ సభ్యులు ఎల్.దుర్గా ప్రసాద్ వైదిక కమిటీ సభ్యులు చింతపల్లి ఆంజనేయ ఘనాపాటి, శ్రీ వి ఎస్ మహర్షి ఘనాపాటి వేద పండితులు మరియు వైది కమిటీ సభ్యులు, అర్చకులు శ్రీధర్ శర్మ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఇరువురు, ఎఈఒ లు వివిధ విభాగాల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సమృద్ధిగా ఎరువులు

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు ఫిజికల్ స్టాటస్‌ను ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని, ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

-విజయవాడ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-విజయవాడ: భవన నిర్మాణ కార్మికులకు ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజయవాడ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు యూనియన్ అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు, పసుపులేటి కోటేశ్వర రావు, కార్యదర్శులు చీర్ల రామస్వామి, రెడపొంగు నాగేశ్వరరావు మండల తహశీల్దారుకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కష్టాలను తెలుసుకున్న కూటమి నేతలు ఎన్నికల మెనిఫెస్టోలో సంక్షేమ బోర్డును పునరుద్ధరించి ఆదుకుంటామని హామీలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇసుక ఉచితంగా ఇవ్వడం పట్ల యూనియన్ హర్షం ప్రకటించిడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలో భాగంగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరించి పెండింగ్‌లో ఉన్న క్లయిమ్స్‌ను తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా 12 రకాల సౌకర్యాలు అందించాలని, సంక్షేమ బోర్డులో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించాలని, లేబర్ కార్యాలయంలో ఉన్న ఖాళీలను భరీ చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని, గుర్తింపు కార్డులు, భవన నిర్మాణా కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని, పెన్షన్ రూ8వేలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పటమటలో భారీ చోరీ

35 కాసుల బంగారం అపహరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): పటమట ఫన్ టైం క్లబ్ వెనుక ఓ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. ఫన్ టైం క్లబ్ మాజీ ప్రెసిడెంట్ గిరిజ శంకర్ వరప్రసాద్ తన భార్యతో కలిసి క్లబ్ వెనుక వైపు ప్రాంతంలో నివాసం ఉంటు న్నారు. ఆదివారం రాత్రి వారు ఇంట్లో నిద్రిస్తుండగానే అర్ధరాత్రి రెండు గంటలకు బైక్ పై ఒక మహిళ, మరొక వ్యక్తి వచ్చి ఇంటి కిటికీ ఐరన్ గ్రిల్స్ తొలగించారు. ఆ కిటికీ లోపలి నుంచి వచ్చి బీరువాలో ఉన్న 35 కాసుల బంగారం, రూ.13వేలు నగదు తీసుకుని వెళ్లిపోయారు. ఉదయం నిద్రలేచి చూడగా బీరువా తెరిచి ఉంది. బంగారం, డబ్బులు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏడీసీపీ రాజారావు ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించగా, ఒక మహిళ, మరో వ్యక్తి డ్యూక్ బైక్ పై వచ్చి చోరీకి పాల్పడినట్లు తేలింది. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

అలరించిన నాట్య ప్రదర్శనలు

విశాలాంధ్ర, కూచిపూడి : కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన నాట్య ప్రదర్శనలు అలరింపచేశాయి. పర్యాటక కేంద్రమైన కూచిపూడి కళా పీఠంలో కొనసాగిన మొబైల్ పాస్పోర్ట్ ఒకరోజు శిబిరం నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శనలు రంజింప చేశాయి. ఐ.సీ.సీ.ఆర్. తరఫున కిరణ్మయి బోనాల (హైదరాబాద్) తోపాటు శిష్య బృందం ప్రదర్శించిన అంశాలు అధికారులను మైమరపింపచేశాయి. అలాగే శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు శిష్యులైన ఎం పి ఏ విద్యార్థినులు చావలి మౌనిక,కార్తిక భామాకలాపం లోనిసత్యభామప్రవేశదరువు, తరంగం, దశావతారాలు శబ్దం ప్రదర్శించి రసజ్ఞుల ఆశీస్సులు అందుకున్నారు. ఈ కళాకారులను కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అభినందించారు.

బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : బీసీ మహిళలకు సబ్ కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి మాత్రమే అమలు జరపాలని, మహిళా విభాగ అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, గౌరవాధ్యక్షురాలు వావిలాల సరళా దేవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త మహిళా నేతలందరూ, జయశ్రీ నాయకత్వం లో సోమవారం ధర్నాచౌక్ లో ఒక్కరోజు నిరాహార దీక్షా కార్యక్రమం ద్వారా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 30 ఏళ్ళుగా కేంద్రంలో పలు ప్రభుత్వాలు మారినా, చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదింపబడలేదన్నారు. కేవలం ములయం, లాలు, శరద్ యాదవ్‌లు మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్ కోటా తేల్చాలని పట్టుబట్టడం వల్లే,ఈ బిల్లును ఆదిపత్య-పెత్తందారీ పాలకులు, న్యాయమైన యాదవ త్రయం డిమాండును సాకుగా చూపి, బిల్లును 30 ఏళ్లపాటు అటకెక్కించారన్నారు. ఎట్టకేలకు చట్టసభలలో 33 శాతంతో మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆమోదించడం హర్షణీయమన్నారు. కేసన శంకరరావు మాట్లాడుతూ, అనాదిగా ఓబీసీలు భారతీయ మనువాద సమాజంలో, సామాజిక అణచివేతకు ఆర్థిక దోపిడీకి గురై, అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకబడి ఉన్నారన్నారు. ఈ ధర్నాలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకా వెంకటేశ్వరరావు, విజయవాడ నగర అధ్యక్షులు చిప్పాడ చందు ,పలువురు బీసీ నాయకులు పాల్గొని నిరాహార దీక్ష చేస్తున్న మహిళలకు మద్దతు తెలియజేశారు. పలు కుల సంఘాలు,ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు.

ప్రకటన

In The Court of the III Additional Junior Civil Judge -Cum- III Additional Judicial Magistrate, Vijayawada.
IA No. 666/2023 and IA No. 1383/2023
IN
O.S No. 1017/2018

Between-
Kanumuri Saraswathi -- **Plaintiff**
AND
1) District Administration Rep by District Collector, Krishna Dist.
2) The Sub-Collector, Krishna District at Vijayawada.
3) The Tahsildar, Kankipadu Village.
4) The Inchage/O.S.D. Indiramma Housing Scheme Project, Vijayawada.

--**Defendent**

పై నెంబరు దావాలో 1వ, 2వ, 3వ మరియు 4వ ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ఎన్ని సార్లు సమన్లు పంపినను తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీరు ఇరుపురు **ది.31-07-2025 ఉ॥ 10:30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
సి.మల్లిఖార్జున శర్మ
వాది తరుపు న్యాయవాది, విజయవాడ

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : స్మార్ట్ మీటర్లు అడ్డుకుందాం విద్యుత్ ఛార్జీలు తగ్గించుకుందాం అనే నినాదంతో ప్రజావేదిక ఆధ్వర్యంలో చల్లపల్లిలో సోమవారం సాయంత్రం సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించాలనీ, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని కోరుతూ సీఎంకి విజ్ఞప్తి చేస్తూ ప్రజల నుంచీ సంతకాలను సేకరించారు. స్థానిక సంతబజారు వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ, విద్యుత్ బిల్లులో ట్రూప్, సర్దుబాటు ఛార్జీల పేరిట అధికమొత్తం వసూలు చేస్తున్నారనీ, సామాన్య మధ్యతరగతి ప్రజలకు మోయలేని భారంగా మారాయని తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, కాంగ్రెస్ సీనియర్ నేత మీర్ రిజ్వాన్, ఎంఎల్ పార్టీ నేత పరుచూరి జనార్దన్, సీపీఐ నేత సిద్దాబత్తుల బాలయ్య, నేతలు వాకా రామచంద్రరావు, కొండేటి భాస్కరరావు, గోళ్ల సాంబశివరావు, బందారు కోటేశ్వరరావు, బళ్ల వెంకటేశ్వర రావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రమాదకర స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపులో భాగంగా రెండవ రోజు మొవ్వ మండలం కోసూరులో విద్యుత్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, పామర్రు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు, కోసూరు సీపీఐ శాఖ కార్యదర్శి బోరుకాటి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-గన్నవరం : ప్రమాదకరమైన విద్యుత్ ఛార్జీలు ఓటమి ప్రభుత్వం రద్దు చేయాలని సీపీఐ గన్నవరం

నియోజకవర్గ కార్యదర్శి రామచంద్ర జోషి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వేదిక ఆదేశాల మేరకు రాజీవ్ కాలనీలో ప్రజా వేదిక ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర జోషి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లపై గత వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కూటమి ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. సిపిఎం నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ప్రజలు నమ్మించి బిగిస్తున్నారని అన్నారు. ఆగస్టు 5న విద్యుత్ ఛార్జీలపై ప్రభుత్వ కార్యాలయాలు వద్ద జరిగే ఆందోళనలో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు, కైలే ఏసు దాసు, కొండా వీరస్వామి, పి అంతోని, ఎస్ కె మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులషాపు తనిఖీ చేసిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-కంచికచర్ల: పట్టణంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియాని అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా నానో ఎరువులను అందించాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ విధిగా మెయింటెన్ చేయాలని తెలిపారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, మండల పరిషత్ అధికారి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెనిద్ర చేసిన ఎస్ఐ ప్రవీణ్

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వానపాముల జెడ్పీ పాఠశాలలో పెదపారుపూడి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ట్రైనింగ్ ఎస్సై భాస్కర్‌లు ఆదివారం రాత్రి పల్లెనిద్ర చేశారు. అంతకుముందు ఆ గ్రామ ప్రజలతో సమావేశమై శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంత వాతావరణంలో జీవించటానికి యువత క్రమశిక్షణతో మెలగాలని, తల్లిదండ్రులను పెద్దలను గౌరవిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచిగా జీవించాలని ఆయన ఉద్బోధించారు.

పాము కాటుకు మహిళ మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట : పాము కాటు వేయటంతో ఒక మహిళ మరణించిన ఘటన సోమవారం జరిగింది. విస్సన్నపేట మండలం కొర్లమండ గ్రామానికి చెందిన పచ్చిగళ్ల చిన్న థెరిస్సా(45) అనే మహిళ ఉపాధి నిమిత్తం ఏలూరు జిల్లా సూరంపాలెం గ్రామంలో నివసిస్తున్నారు. ఇంట్లోకి చొరబడిన ఒక పాము మంచంపై కూర్చుని ఉన్న థెరిస్సాను కాటు వేయటంతో అపస్మారకస్థితిలోకి వెళ్లింది. గుర్తించిన గ్రామస్తులు, బంధువులు విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

టీడీపీ నాయకుడు ముళ్లపూడికి పితృ వియోగం

విశాలాంధ్ర-గుడివాడ : టిడిపి జిల్లా నాయకుడు ముళ్ళపూడి రమేష్‌చౌదరి త్రండి బాబురావు మృతి చెందడంతో ఆయన మృతదేహానికి సోమవారం గుడివాడ, పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్యలు నివాళ్ళు అర్పించారు.

దాడి కేసులో ఇద్దరికి 5 ఏళ్లు జైలు శిక్ష

విశాలాంధ్ర-నందిగామ:- కక్షిదారులకు న్యాయం జరిగేలా న్యాయస్థానాలు శిక్షలు అమలు చేస్తాయని 16వ అదనపు జిల్లా జడ్జి మరియు సెషన్ జడ్జి పి.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. స్థానిక 16వ అదనపు జిల్లా న్యాయస్థానంలో 2022లో జగ్గయ్యపేట మండలం గండ్రాయిలో జరిగిన దాడికేసులో చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన 114/2022 అండర్ సెక్షన్ 307 రెడ్‌విత్ 34 ఐపిసి సెక్షన్ ప్రకారం కేసు నమోదైంది. అనంతరం న్యాయస్థానంలో ట్రైల్స్ ముగియటంతో సోమవారం ఆ కేసు ఫైనల్ తీర్పును జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. జగ్గయ్యపేట మండలం గండ్రాయికి చెందిన కొరివి గోపి, కొరివి రేణుక ఇరువురు కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయల జరిమానా విధించినట్లు కోర్టు పిఆర్‌ఓ తెలిపారు. ఈ కేసును ఏసీపీ ఏ బి జి తిలక్,సీఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ సత్య కుమార్ ఆధ్వర్యంలో విచారణ చేసి చివరి తీర్పు అందించినట్లు

22 కేసుల్లో 15 మంది అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ(క్రైం): నగరంలోని సత్యనారాయణ పురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఏడాది ఇప్పటివరకు చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీపీ ఎస్.వి.రాజశేఖర బాబు ఆదేశాల మేరకు ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ సూచనలతో నార్త్ ఏ.సి.పి. స్రవంతిరాయ్ పర్యవేక్షణలో క్రైమ్ సిబ్బందితో కలిసి బైక్ చోరీలపై దృష్టిసారించారు. సీసీటీవీ పుటేజీలను ఆధారంగా చేసుకుని అనుమానితుల కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. ఇద్దరు బైకుల చోరీకి పాల్పడినట్లు సమాచారంతో సత్యనారాయణపురం స్టేషన్ సీఐ ఎన్‌వివి లక్ష్మీనారాయణ సిబ్బందితో వారిని అదుపులోకి తీసుకుని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ఫలితాలు :

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని గట్టి బందోబస్తుతో పాటు నిఘా ఏర్పాట్లును నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. స్టేషన్ పరిధిలో ఈ సంవత్సరం 30 బైక్ కేసులు నమోదు అయ్యాయని, ఈ 30 కేసుల్లో మొత్తం 39 బైకులు చోరీకి గురవటంతో ప్రత్యేక దృష్టి సారించి విజయవాడ సిటీ కమాండ్ అండ్ కంట్రోల్ ఏర్పాటుచేసిన కెమెరాలు, డ్రోన్ల పహారా, స్టేషన్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మినీ కమాండ్ అండ్ కంట్రోల్ రూంలోని వీడియో సర్వైలెన్స్‌తో బైక్ చోరీలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. సీసీ కెమెరాలతో 22 కేసులను ఛేదించి, సుమారు 32 బైక్‌లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.

స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ , పూర్ణానందంపేట, ఖుద్దూస్ నగర్, గాంధీనగర్, గాంధీనగర్ లోని అన్ని సినిమా హాల్స్ ఉండే ప్రాంతాల్లో ని రోడ్లు, సాంబమూర్తి రోడ్డు, బి ఆర్ టి ఎస్ రోడ్, గవర్నమెంట్ ప్రెస్, అంబేద్కర్ కాలనీ బావాజి పేట,శ్రీనగర్ కాలనీ, లక్ష్మీ నగర్‌కాలనీ, ముత్యాలంపాడు, పసుపు తోట ఏరియాలలో ఏర్పాటుచేసిన కెమెరా ద్వారా ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ ప్రాంతాల్లో ఎటువంటి చోరీలు అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పసిగట్టగలిగే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

నాణ్యమైన ఉత్పత్తులపై శిక్షణ

విశాలాంధ్ర-ఘంటసాల : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణము నందు వరిలో నాణ్యమైన విత్తన ఉత్పత్తి పై 6 రోజులు నైపుణ్యత శిక్షణ సోమవారం కేవికెలో నిర్వహించారు. జిల్లాలోని గ్రామీణ యువతకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు , విత్తన శుద్ధి, విత్తన మోతాదు, నారుమడుల యాజమాన్యం వంటి అంశాల పైన శిక్షణ తరగతులు సస్య పోషణ శాస్త్రవేత్త డా. యం.వెంకట లక్ష్మి నిర్వహించారు.

CHANGE OF NAME

I, Adapa Swathi, W/o. Chinnamsetti Sankara Rao, R/O- D.No.1-6, Uppuluru, Kankipadu Mandal,Krishna Dist., A.P.-521151. I here by declare that in my husband Passport my name is wrongly mentioned as **Chinnamsetti Swarna** Both names belongs to one and same person i.e. **Adapa Swathi.** Here after my name is know as **ADAPA SWATHI**

వరద ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. కమిషనర్ నగర పర్యాటనలో భాగంగా రామలింగేశ్వరనగర్, భూపేష్‌గుప్తా నగర్, సాయిరాం కట్ పీసెస్ రోడ్, తారకరామా నగర్, రణదేవ్ నగర్, మెట్లబజార్

ప్రాంతాల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కృష్ణానదిలో వరద ప్రవాహం ఎక్కువైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నగరపాలక సంస్థ చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణానదిలో నీటి ప్రవాహం ఎక్కువైతే ఏఏ ప్రాంతాల్లో వరద నీరు నివాస ప్రాంతాల్లోకి వస్తాయో ఆయా ప్రాంతాల్లో ఇంజనీరింగ్ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాల్సిన ఎక్కువ సామర్థ్యం గల మోటర్లు, పంప్‌సెట్‌లు, ఆయిల్ ఇంజన్లు ముందుగానే సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమ్మీ, సీఎంఓహెచ్ డాక్టర్ కె.అర్జునరావు, సీఈ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, సీసీపీ సంజయ్ రత్నకుమార్, ఈఈ పి.సత్యకుమారి, ఏఈ జి.సామ్రాజ్యం, ఏఎంఓహెచ్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌లోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, సీసీపీ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జున్‌రావు, డిప్యూటీ కమిషనర్ జి.సృజన, అమృత్ జేడీ డాక్టర్ లత, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యకుమారి, పి.సత్యనారాయణ, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, బయాలజిస్ట్ కామేశ్వరరావు పాల్గొన్నారు.

NOTICE

THE EMPLOYEES INSURANCE COURT AND CHAIRMAN, INDUSTRIAL TRIBUNAL CUM PRESIDING OFFICER LABOUR COURT : GUNTUR
CC No. 17/2025

Between :
Employees' State Insurance Corporation Ministry of Labour & Employment, Govt. of India Having its Regional Office at 48-7/32A, ESI Road, Gunadala, Vijayawada, A.P. - 520 004Rep. by its Social Security Officer/Branch Manager ...Complainant
And
M/s.Nagas Elastomer Works ...Accused.
To,
M/s.Nagas Elastomer Works, R.S.No. 183/1, Plot No.34, JRD Tata Industrial Estate Kanuru, Vijayawada-520007 Represented by Smt B.Sita Devi, Proprietor R/o.D.No.60-4-3, Technical Nagar, Vijayawada-520010. ...Accused
పై నెంబరు కేసులో ముద్దాయి అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు నిమిత్తం **ది.04-08-2025**కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని. లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీపరోక్షంగా విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 04-08-2025.

గాదె ఎరుకల రెడ్డి, కంప్లైనెంట్ తరపు అడ్వకేట్, బ్రాడీపేట, గుంటూరు, సెల్: 9848349516

ఈ పాపం ఎవరిది జగన్మోహన్‌రెడ్డి : మంత్రి పయ్యావుల

విశాలాంధ్ర నందిగామ:- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మొసలి కన్నీరు కారుస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ పాపం నీది కాదా అంటూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి సోమవారం నందిగామలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులు ప్రారంభించారు. అనంతరం స్థానిక బాబు జగజీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తుందని అన్నారు నేడు నందిగామలో సుమారు రూ.3.60 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశానని, ఇప్పటికే రూ.2.60 కోట్ల పనులు పూర్తి చేశారని తెలిపారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ట్వీట్లు చేస్తూ రాష్ట్రం మీద రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద మొసలి కన్నీరు కారుస్తున్న జగన్మోహన్‌రెడ్డి మీరు చేసిన ఘనకార్యాలవలనే ఈరోజు రాష్ట్రం ఇంత దీనాస్థితిలో ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసిన మీరు మరలా ఇప్పుడు ట్వీట్లు పెట్టడం చూస్తుంటే దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్,భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య స్థానిక కూటమి నేతలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నందిగామ ఆర్డీఓకు వినతుల వెల్లువ

విశాలాంధ్ర-నందిగామ:- ప్రభుత్వ అధికారులు తమ పనితీరు ప్రజలకు అనుకూలంగా పనిచేయాలని ఆర్డిఓ కే. బాల కృష్ణ సూచించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెసిడెన్షియల్ సిస్టం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. 15 మంది వివిధ సమస్యలతో వారికి ఫిర్యాదులు వచ్చినట్లు, అత్యధికంగా రెవిన్యూ శాఖలో 6 ఫిర్యాదులు రాగా, సర్వే విభాగం నుండి 1, విద్యాశాఖ నుండి 1, మున్సిపాలిటీ నుండి 1, ఇరిగేషన్ నుండి 1, రిజిస్ట్రేషన్ శాఖ నుండి 1, పంచాయతీ రాజ్ నుండి 2 పోలీస్ శాఖ నుంచి 2 ఫిర్యాదులు వచ్చాయని ఆర్డీవో తెలిపారు. ఫిర్యాదులు పరిశీలించి సంబంధిత శాఖల అధికారులు త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా చందా ప్రసాద్

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండల ఇన్‌చార్జి (ఎఫ్ఎసి) ఎంపీడీవోగా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చందా ప్రసాద్‌కు అధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్.చిన్నరాట్నాలు ప్రత్యేక శిక్షణ నిమిత్తం సెలవుపై వెళ్లటంతో ప్రసాద్‌కు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఏకాంబరేశ్వర స్వామికిధారాపాత్ర, జటాజూటం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి (నాట్య కళా పీఠం సమీపం) లోని పురోహితులు జంధ్యాల పాండురంగ శర్మ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీ గంగా కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలోని పరమేశ్వరునికి సోమవారం రూ.2.50 లక్షల వెండి ఆభరణాలు అందజేశారు. గుడివాడకుచెందినజాస్తి ఉమామహేశ్వరరావు రమాదేవి దంపతులు రెండు కిలోల వెండితో రూపొందించిన ఏకాంబరేశ్వర స్వామికి ధారా పాత్ర, జటాజూటం పాండురంగ శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు నిర్వహించారు.

ఎన్టీఆర్ స్టేడియం షాపు అద్దెదారులు అధ్యక్షుడిగా నందకిషోర్

విశాలాంధ్ర-గుడివాడ : నందమూరి తారకరామరావు స్టేడియం షాప్స్ అద్దెదారుల నూతన కమిటి అధ్యక్షుడిగా పాలెపు నందకిషోర్‌ను ఏకగ్రీవం ఎన్నుకున్నారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో స్టేడియం షాప్స్ అద్దెదారుల సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి గౌరవ అధ్యక్షుడిగా జవ్వాజీ గంగరాజు, అధ్యక్షుడిగా పాలెపు నందకిషోర్, వైస్ ప్రసిడెంట్లుగా శేగు సత్యనారాయణ, కూరళ్ళ రాజేష్‌మాదవ్, సెక్రటరీగా అచంట వెంకటరత్నం, జాయింట్ సెక్రటరీగా దూరడ్ల శివకృష్ణ, ట్రజరర్‌గా ఆత్మకూరి శ్రీనివాస్‌లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు 7గురును ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను కొత్త మురళీ, పొట్లూరి కృష్ణారావు, సనకా సుబ్బారావు, గాదిరెడ్డి సత్యనారాయణ, పలువురు అభినందించారు.

రామాలయ నిర్మాణానికి దాతలు విరాళాలు వెల్లువ

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ నిర్మాణానికి దాతలు రూ.6.55 లక్షల విరాళాలు ప్రకటించారు. ఈ సందర్భంగా తాడంకి లో జంపాన నాంచారయ్య జ్ఞాపకార్థం సతీమణి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి కుమారులు శ్రీనివాస రావు, రఘు బాబు రూ.1,11,116లు, వారి బంధువులు స్నేహితులు కలిపి రూ.1 లక్ష ,కీ.శే,మారగాని సీతారామయ్య, వెంకటేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.1,11,116లు పులి నరసింహ రావు శ్యామలమ్మల జ్ఞాపకార్థం రూ.111116లు కీ,శే,పరిశే పోతురాజు నాగేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.111116లు మారగాని నాగేశ్వరరావు , సీతారామ, సత్యవర ప్రసాద్ మహేష్ లు రూ.111116లను మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ఆలయ కమిటీ కి విరాళాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో గురజాడ మాజీ సర్పంచ్ జంపాన శ్రీనివాస్ గౌడ్ తెదేపా మైనారిటీ రాష్ట్ర విభాగ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా,రాజులపాటి ఫణి, శివసాయి యం.సుబ్బారావు ఇ.చిన్నాడు వి.శ్రీనివాసరావు యం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మొవ్వమండలంలో 2,612 కార్డులకు ఇంటికి రేషన్

విశాలాంధ్ర-కూచిపూడి : దివ్యాంగులకు, 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇండ్లకు తీసుకువెళ్లి అందజేసే రేషన్ లో భాగంగా భోగ మండలంలో 2,612 కార్డులకు బియ్యం అందజేసే కార్యక్రమంలో డీలర్లు నిమగ్నమైనారు. ప్రతినెల ఆఖరి వారం(జులై)లో నిర్వహించేఈ పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ కే మస్తాన్, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ రఘురాం, సీనియర్ అసిస్టెంట్ ఎల్ రామ మోహన్ రావు, ఆర్ ఐ ఏ విజయ్ దుర్గ పర్యవేక్షించారు.మండలంలోని 21 గ్రామపంచాయతీలలో గల 38 రేషన్ షాపులద్వారా ఈ పంపిణీ నిర్వహించారు దీనిలో భాగంగానే కూచిపూడి లో షాప్ నంబర్ 9 లో సుమారు 60 కార్డులకు డీలర్ కే శ్రీనివాస్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ పరిశీలించారు.

బొల్లినేనికి గద్దె పరామర్శ

విశాలాంధ్ర-తిరువూరు: లక్ష్మీపురంకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని వెంకటేశ్వరరావు ఈనెల 17వ తేదీన కాలం చేయగా సోమవారం గ్రామంలోని ఆయన నివాసానికి వచ్చి బొల్లినేని వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఆయన కుమారులైన బొల్లినేని ప్రసాద్, బొల్లినేని రాజాలను విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పరామర్శించారు. పరామర్శించినవారిలో తిరువూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గద్దె వెంకన్న , మండల పార్టీ అధ్యక్షులు శ్రీ దుబ్బాక వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీ మల్లెల శ్రీనివాస్, రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ షేక్ హుస్సేన్, లక్ష్మీపురం సర్పంచ్ గొల్లమందల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ బొల్లినేని నాగు, తదితరులు ఉన్నారు.

మంటాడ వెంకన్న ఆలయంలో లక్షతులసి పూజ

విశాలాంధ్ర -పమిడిముక్కల: మంటాడలోని శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి వార్ల ఆలయంలో లక్ష తులసీదళ నామార్చన కన్నులపండువగా జరిగింది. ఆగమనోత్సవాలలో భాగంగా రెండోరోజు శ్రీ స్వామివార్లకు మహిళలు తులసీదళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రమాదపుటంచున ప్రయాణం

విశాలాంధ్ర -పమిడిముక్కల: పొరుగు గ్రామాల నుంచి కూలీలు ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణం చేస్తున్నా పట్టించుకునే వారు లేరని పలువురు విమర్శిస్తున్నారు. ఆటోల్లో 15నుంచి 20మంది, టాటా ఎసి లో 30మంది నిలబడి ప్రయాణం చేస్తున్నారు. మెయిన్ రహదారులలో వెళ్ళుతున్న రెవిన్యూ, పోలీసులు రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : ప్రభుత్వం వెంటనే స్మార్టు మీటర్లు బిగించడం నిలిపివేయాలని కోరుతూ వామపక్షల అధ్వర్యలో నిరసన తెలిపారు. సోమవారం స్థానిక 25వ వార్డులోని పెద్దఎరుకపాడులోని సచివాలయం వద్ద వామపక్షలు, ప్రజా సంఘల అధ్వర్యలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వామపక్ష నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపిరెడ్డిలు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ ఏర్పాటును నిలిపివేసి కరెంట్ చార్జీలు తగ్గించాలన్నారు. అనతరం సచివాలయ అడ్మిన్‌కు సంతకాలు చేసిన విన్నతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చింతలూరి సత్యనారాయణ, మాల మహానాడు నాయకుడు పంతగాని సురేష్, సాహితీ స్రవంతి అధ్యక్షులు లంకా సురేంద్ర, బోల్లవరపు ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి డిసీ కమిటీ చైర్మన్ కఠారి పరామర్శ

విశాలాంధ్ర-ఏ కొండూరు : పాత రేపూడి గ్రామానికి చెందిన బైగాని శ్రీనివాసరావు గీత కార్మిక వృత్తిని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్నాడు. మే నెలలో శ్రీనివాసరావు ప్రమాదవశాస్తూ తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలై, కుడికాలు విరిగి పోయింది. కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్దనే ఉంటున్న శ్రీనివాసరావును డీసీ కమిటీ చైర్మన్ కే కోటేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా శ్రీనివాసరావు ఉండేవారిని గత పంచాయతీ ఎన్నికల్లో తన భార్యను 6వ వార్డు మెంబర్‌గా గెలిపించారని, శ్రీనివాసరావు గీత కార్మిక వృత్తి మీదే కుటుంబ పోషణ ఉండటంతో ఆర్థికపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నాడని ఆయన అన్నారు. శ్రీనివాసరావు కుటుంబానికి ఆర్థికంగా చేయూతనివ్వడానికి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి దృష్టికి శ్రీనివాసరావు విషయాన్ని తీసుకెళ్లి కార్పొరేషన్ నుండి శ్రీనివాసరావుని అన్ని రకాలుగా ఆదుకునే విధంగా తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా కోటేశ్వరరావు తెలియజేశారు

డెంగీ నివారణ పై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ పి.ఎస్. రాజు డెంగ్యూ నివారణ మాసోత్సవాలలో భాగంగా సోమవారం డెంగీ, మలేరియా, ఫైలేరియా మొదలగు వ్యాధుల నివారణ గురించి మొవ్వ మండ లంలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జెడ్పీ ఓరియంటల్ హైస్కూల్లో మిమిక్రీ, ఇంద్రజాలం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యక్షత వహించిన హెచ్ఎం అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి అవగాహన కల్పించిన మలేరియా సబ్ యూనిట్ అధికారి.పి.ఎస్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కె రామాంజనేయులు ఆశ వర్కర్లు ఎల్.విజయలక్ష్మి, శ్యామల, సిబ్బంది, పాల్గొన్నారు

మొబైల్ పాస్‌పోర్ట్‌తో 32 మందికి స్క్రీనింగ్

విశాలాంధ్ర, కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో

సోమవారం నిర్వహించినపాస్.పోర్ట్. స్క్రీనింగ్ శిబిరం ద్వారా పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన 32 మందికి స్క్రీనింగ్ నిర్వహించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి దంపతులు, కళా పీఠం ప్రిన్సిపాల్ (పూర్తి అదనపు బాధ్యతలు) డాక్టర్ ఎం శ్రీనివాసరావు, అసిస్టెంట్ పాస్పోర్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి, తహసిల్దార్ కే మస్తాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విద్యుత్ బకాయి

వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు సుభాని ఫిర్యాదు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరికి చెందిన శ్రీ వెంకట శివ పార్వతి స్పిన్నింగ్ మిల్లుల రూ.42 కోట్ల పైబడి విద్యుత్ బకాయి వసూలు చేయాలని, ఇంత పెద్ద మొత్తంలో బకాయికి కారణమైన అప్పటి విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది షేక్ సుభాని సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ నాగలక్ష్మీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మద్దాల గిరికి చెందిన స్పిన్నింగ్ మిల్లు విద్యుత్ బకాయి త్వరితగతిన వసూలుకు రెవిన్యూ రికవరీ యాక్ట్ కింద ఫారం సి ఇచ్చి విద్యుత్ బకాయి వసూలు చేసి జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య ప్రజలు ఒక నెల విద్యుత్ బకాయి చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్ తీసేస్తామని నానా హంగామా చేసే అధికారులు మాజీ ఎమ్మెల్యేకి చెందిన స్పిన్నింగ్ మిల్లులకు ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్ బకాయికి కారకులైన అప్పటి విద్యుత్ అధికారులను విధుల నుంచి వెంటనే తొలగించి, విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫారం ఎ, ఫారం బి, ఇచ్చినప్పటికీ అతనిలో ఇప్పటివరకు ఎటువంటి చలనం లేదని, రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఫారం సి తక్షణమే అమలు చేసి తన ఆస్తులను స్వాధీన పరచుకొని విద్యుత్ బకాయి జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన తన ఆస్తులను బినామీలపై బదలాయించడం జరిగిందని, వెంటనే ఈ ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు, పేరు మార్పులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : మన ఊరికోసం మనవారి కోసం అనే నినాదంతో ఏర్పడిన తన్నీరు చారిటబుల్ ట్రస్ట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని ట్రస్ట్ వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ అన్నారు. తన్నీరు చారిటబుల్ ట్రస్ట్ నందివెలుగు శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు 79 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులు తన్నీరు కీర్తి, తన్నీరు రూప, తన్నీరు వెంకట దుర్గాసాయి చరణ్ తేజ, తన్నీరు ఈశ్వర్ నాయుడు, తన్నీరు మణిదుర్గ, గుమ్మళ్ల హిమజలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు సుబ్బారావు, తన్నీరు శ్రీకాంత్, వెంకటేశ్వరరావు, అనిల్, శేషు, నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమల నివారణకు గంబూషియా చేపలు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలోని నిడుబ్రోలు ఫిషరీస్ కార్యాలయం వద్ద సోమవారం జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం దోమల పుట్టుక నివారణకు గంబుషియా చేపలను పంపిణీ చేశారు. చేపలను నీటిలో విడుదల చేయుట ద్వారా దోమ లార్వాను దోమల ఉత్పత్తి తగ్గిస్తుందని తెలిపారు. ఒక చేప ఒక్క రోజుకి 80 నుంచి 300 దోమల లార్వాలను తింటుందని తద్వారా పెద్ద దోమలు కాకుండా జైవిక విధానము ద్వారా దోమలను ఉత్పత్తి తగ్గించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సహాయం మలేరియా అధికారి చెరసాని ప్రభాకర్ రెడ్డి, డెవలప్మెంట్ ఆఫీసర్ మహమ్మద్ జయనుల్లా ఖాన్, జిల్లాలో అందరూ మలేరియా సబ్ యూనిట్ అధికారులు పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటల్లో దోమలు లేకుండా చేయాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని గ్రామాల్లో దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలో డాక్టర్ ఏజాజ్ అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఎక్కడ నీటి గుంటలో ఉన్నాయో పరిశీలించి వాటిలో ఉన్న దోమలను నాశనం చేయాలని ప్రారంభించారు. మంచికలపూడి గ్రామంలో ఎస్సీ ఏరియాలో రెండు నీటి కుంటల్లో (చెరువులు) మరియు చిలువూరు గ్రామం యస్ సి ఏరియాలో ఒకటి, తుమ్మపూడి, మోరంపూడి గ్రామాలలో ఒకొకటి నీటి కుంటల్లో గంభీ సియా చేపలను నీటిలో వదిలిన్నాము. వీటి వలన ఆ చెరువులలో దోమ గుడ్లను,లార్వాలను ఈ చేపలు తినటం వలన దమల నివారణ చేపట్టటం వాళ్ళ డెంగీ, మాలేరియా, చికెన్గునియా వంటి వ్యాధులను నివారించవచ్చును. ఎవరు కార్యక్రమం లో యస్ యూ ఓ పున్నరెడ్డి గారి ఆధార్యంలో డి. రామకృష్ణ, జి శ్రీనివాసరావు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంబూషియా చేపలు విడుదల

విశాలాంధ్ర-తెనాలి : పట్టణం లో వివిధ ప్రాంతాలలో నిల్వ నీటిలో దోమల పెరుగుదలను నివారించుటకై జిల్లా మలేరి యాశాఖాధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం ఆదేశాల మేరకు గంబూసియ చేపలను విడుదల చేశామని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మొవ్వా ఏసుబాబు తెలిపారు. ఎటువంటి రసాయన పదార్థాలు వినియోగించకోకుండా జైవిక విధానంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో గంబూసియా చేపలను విడుదల చేయడం ద్వారా దోమ లార్వాదశలోనే తినడం వలన దోమల ఉత్పత్తి తగ్గిపోతుందని చెప్పారు. ఒక గంబూసియా చేప రోజుకి 180 నుండి 300 దోమల లార్వాలను ఆహారంగా తీసుకుంటుందని తెలిపారు. ఈ చేపలు సుమారు 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు బ్రతికుంటాయని 42 డిగ్రీల ఉష్ణోగ్రతను కూడా తట్టుకుంటాయని చెప్పారు. కార్యక్రమంలో తెనాలి మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, రవికుమార్, దీపాల శ్రీనివాసరావు, బందారు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-మంగళగిరి : మార్కెట్ యార్డు నూతన చైర్మన్‌గా జవ్వాది కిరణ్ చంద్, వైస్ చైర్మన్‌గా యర్రగుంట్ల భాగ్యారావు బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ ఆధ్వర్యంలో వీరిద్దరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జవ్వాది కిరణ్‌చంద్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, సబ్సిడీ, వ్యవసాయ పరికరాల పంపిణీతో పాటు రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తామని తెలిపారు. సుందరరావు యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కిరణ్‌చంద్, భాగ్యారావుల నిబద్ధత అమోఘమని, వారికి అవకాశం కల్పించిన మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వాకా మాధవరావు, దానబోయిన రామారావు, రుద్రు మురళీకృష్ణ పాల్గొన్నారు.

సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు పూర్తి: నిమ్మల

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ శ్రీనివాసరావు పేట 4వ లైన్ నందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ డ్రైన్లు, సీసీ రోడ్డును జనసేన పార్టీ నాయకులు, 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితో 18వ డివిజన్‌లో ఎక్కడా కూడా గుంతలు లేకుండా అంతర్గత రహదారులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దశల వారీగా 18వ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా చేస్తూ..ఇప్పటికే 95శాతం సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మాణం పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.

హెపటైటీస్ వ్యాధి నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక అశోక ఉన్నత పాఠశాలలో పెదనందిపాడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ హెపటైటిస్ దినం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ చెన్నుపాటి రాధిక ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ హెపటైటిస్ వ్యాధిని ఆహారపు అలవాట్ల ద్వారా నివారించవచ్చన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పానీపూరి, జంక్ ఫుడ్స్ లాంటి వాటికి దూరంగా ఉండి పండ్లు ఎక్కువగా తినటం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం రోటరీ క్లబ్ సభ్యులు రాధికను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు చిన్నం శ్రీనివాసరావు, కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పోపూరి లక్ష్మీనారాయణ, విక్టర్ జాన్ పాల్, సభ్యులు ఎం.ప్రసాద్, రమణ, కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీపీఆర్ఎస్‌కు 7 అర్జీలు

విశాలాంధ్ర-పొన్నూరు : తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ఏడు ఫిర్యాదులు రెవిన్యూ-3, సర్వే-1, ఆర్అండ్‌బీ-2, హౌసింగ్-1 అందాయని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మీడియాకు తెలిపారు. ఫిర్యాదులు పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కరిస్తామని తెలిపారు. ఎంపీడీవో చంద్రశేఖరరావుతోపాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ హెపటైటీస్ దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : బుర్రిపాలెం రోడ్డులోని ఏ.ఎస్.ఎన్. ఫార్మసీ కళాశాలలో ప్రపంచ హెపటైటిస్‌డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఐపిఎ-యస్ఎఫ్ ఏఎస్ఎన్ ఛాప్టర్, ఎన్ఎస్ఎస్ విభాగాలు 1& 2 ఆధ్వర్యంలో ప్రత్యేక సెమినార్‌ను సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వెంకటరమణ మాట్లాడుతూ హెపటైటిస్ వ్యాధి ప్రపంచాన్ని భయపెడుతున్న ఆరోగ్య సమస్యగా ఉందని సమాజం అంతటా వ్యాధుల పట్ల సరైన అవగాహన పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న మూడవ సంవత్సరం బి.ఫార్మసీ విద్యార్థిని షేక్ మొబినా తన ప్రసంగంలో హెపటైటిస్ అనే వైరల్ ఇన్ఫెక్షన్‌కు సంబంధించిన అంశాలను ఎంతో స్పష్టంగా, శాస్త్రీయంగా వివరించారు. హెపటైటిస్ అనేది ముఖ్యంగా కాలేయాన్ని ప్రభావితం చేసే వైరల్ ఇన్ఫెక్షన్. దీనివల్ల కాలేయం వాపు, పనితీరు తక్కువవడం, చివరికి లివర్ ఫెయిల్యూర్, సిరోసిస్, లివర్ క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలు కలుగవచ్చునని చెప్పారు. హెపటైటిస్‌లు ముఖ్యంగా దీర్ఘకాలికంగా ఉండే ప్రమాదాన్ని కలిగి ఉంటుందన్నారు. రక్తమార్పిడి, అపరిశుద్ధమైన షూ వాడకం, రోగిని తాకడం, లైంగిక సంబంధాలు వంటి కారణాలవల్ల వ్యాపిస్తుందన్నారు. జాగ్రత్తలు తీసుకోవడం వలన ఈ వ్యాధిని అరికట్టవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో ఐపిఏ యస్ఎఫ్ ఏఎస్ఎన్ ఛాప్టర్ మెంటార్ పి.భార్గవి, ఎన్ఎస్ఎస్ 1& 2 విభాగాల ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా.టి.జ్యోతిబసు, కె.కళ్యాణ్ చక్రవర్తి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నివారణ చర్యలు

విశాలాంధ్ర-మంగళగిరి : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం డెంగ్యూ నియంత్రణ చర్యల్లో భాగంగా గంబూసియా చేప పిల్లలను విడదల చేశారు. మున్సిపల్ కమిషనర్ అలీం బాషా, అలయ ఈవో సునీల్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ అనుష మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి గాలి గోపురం వద్ద చిన కోనేరులో చేపలను వదిలారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని 48 నీటి నిల్వ ప్రదేశాల్లో దాదాపు 2.2 లక్షల చేప పిల్లలను వదిలామని, ఇది దోమల వృద్ధిని నిరోధించి సీజనల్ వ్యాధుల నివారణకు దోహదపడుతుందని తెలిపారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటిని మరిగించి వాడుకోవాలని సూచించారు. పారిశుధ్య సమస్యలను శానిటేషన్ సెక్రటరీలకు లేదా మున్సిపల్ అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ, ఇతర ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో రాణించిన భవ్య విద్యార్థులు

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని తంగెడ భవ్య డీఏవీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో రాణించారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నంలో తాజాగా జరిగిన రాష్ట్ర స్థాయి క్లస్టర్ 2 ఆటల పోటీలకు భవ్య విద్యార్థులు(బాలురు) వెళ్లారు. అందులో అండర్-14, అండర్-17తో పాటు అథ్లెటిక్స్ విభాగంలోను కబడ్డీ, చెస్, పరుగు పందెంలో రాణించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించారు. వారిలో భరత్ చంద్ర, లోకేష్, వెంకటేష్, శ్రీమాన్, జయరాం రాహుల్, శివన్నారాయణ, గురురాఘవ మోహన్ నాయక్ తదితరులు వివిధ రకాల బహుమతులు అందుకున్నారు. దాంతో సోమవారం వారందరినీ పాఠశాల క్రీడా ప్రాంగణంలో భవ్య సిమెంట్స్ కర్మాగారం మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. వారిలో ఎండీ వెంకటరాజు, యూనిట్ హెడ్ బాబా ఫక్రుద్దీన్, డీఏవీ సౌత్ జోన్ ఏఆర్‌ఓ ఆనందవల్లి, ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు తదితరులు ఉన్నారు.

గోశాల కోసం స్థల పరిశీలన

విశాలాంధ్ర-దాచేపల్లి: గోశాల కోసం స్థల సేకరణలో భాగంగా రెవెన్యూ భూమిని సోమవారం తహశీల్దార్ గోగసాని శ్రీనివాసయాదవ్ పరిశీలించారు. గో సంరక్షకుడు పసుపులేటి పిచ్చయ్య వాటి నిర్వహణ కోసం తగిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఇటీవల దరఖాస్తు పెట్టుకున్నారు. దీని పరిష్కారంలో భాగంగానే తహశీల్దార్ గోగసాని ప్రభుత్వ భూమిని సందర్శించి పరిశీలించారు. ఆయనతో పాటు వీఆర్వో కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

1 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

విశాలాంధ్ర-గురజాల : నగర పంచాయతీ కమిషనర్ వైవీల్ శివన్నారాయణరావు పట్టణంలో పారిశుధ్యం, వీధుల శుభ్రత, డ్రైనేజీల ప్రక్షాళనపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేస్తే అపరాధ రుసుము విధిస్తామని బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా గురజాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు పరుస్తున్నామని సోమవారం ఒక ప్రకటనలో కమిషనర్ తెలిపారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించే ప్లాస్టిక్ సంచులను వినియోగించకుండా ప్రత్యామ్నాయ సంచులను వినియోగించాలని కోరారు. ఆగస్టు 1 నుంచి నగర పంచాయతీ పరిధిలో ప్రత్యేక బృందాలు తనిఖీ చేసి సింగల్ యూజ్ ప్లాస్టిక్ గుర్తిస్తే భారీ అపరాధ రుసుము విధిస్తామన్నారు. గత 3 నెలల నుంచి నిషేధంపై వివిధ రూపాలలో అవగాహన కల్పించామన్నారు.

బస్టాండ్‌లో డీపీటీఓ పరిశీలన

విశాలాంధ్ర-దాచేపల్లి: పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీఓ) అజిత్ కుమారి సోమవారం దాచేపల్లి వచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించి పరిశీలించారు. దాని గురించి సంబంధిత అధికారులను కూడా అడిగి తెలుసుకున్నారు. బస్సులతో పాటు ప్రయాణికుల రాకపోకలకు దూరంగా ఉన్న బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. దానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

సజ్జలను కలిసిన యెనుముల

విశాలాంధ్ర-గురజాల : వైసీపీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి సోమవారం ఆ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని అయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ చేస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బొకే అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని, బాధ్యతలను దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం ఇన్‌చార్జ్, శాసనమండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డిని, నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు పూనూరు గౌతంరెడ్డిని కలిసి దుశ్శాలువాతో సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని తిమ్మాపురం వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ రాత్రి 9 గంటల సమయంలో ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తి మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు వ్యక్తుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొన్నట్లు ప్రాథమిక సమాచారం. మృతుడు మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన దొప్పలపూడి ఏసుబాబు(25)గా గుర్తించారు.

కూటమి ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు సిగ్గుచేటు: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : ఐదేళ్లు పాలించి రాష్ట్రానికి ఒక్క కంపెనీ తేక పోగా ఉన్నవాటినీ వెళ్లగొట్టిన వైకాపా గుడ్డుబ్యాచ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏడాదిలోనే 9.30 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరి 10లక్షల ఉద్యోగాలకు బాటలు పడుతుంటే అది గుర్తించ కుండా అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద జల్లాలని చూడడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ప్రతిష్టత పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్తే దానిపై వైసీపీ నేతలు విషం చిమ్ముతుండడం దుర్మార్గమన్నారు. సోమ వారం వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం సహకార సంఘం అధ్యక్షుడిగా పోట్లూరుకు చెందిన గడిపూడి విశ్వనాథం ప్రమాణస్వీకారం చేశారు. జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు హాజరయ్యారు. సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మందుల దుకాణాన్ని ప్రారంభించారు. సొసైటీ కార్యాలయం వద్ద ఇంకుడు గుంత తవ్వకం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ. ఇక్కడ పరిశ్రమలను వెళ్ల గొట్టడమే కాదు.. రాష్ట్రంలో దోచుకున్న సంపదతో ఆఫ్రికా, దుబాయ్‌లో పరిశ్రమలు పెట్టి అక్కడ ఉద్యోగాలు ఇచ్చిన ఘనులు వైకాపా పెద్దలని మండిపడ్డారు. 5ఏళ్లలో 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు రాయితీలు ఇస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం కృషి కారణంగానే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ 19వ స్థానం నుంచి 4వ స్థానానికి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలందరూ క్షేమంగా ఉండాల న్నదే తమ ప్రాధాన్య మన్నారు. పార్టీ అధికారంలోకి ఉంటే ఆ గొడుగు కింద అంతా క్షేమంగా, ధైర్యంగా ఉండగలుగుతామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేయవచ్చో ఇక్కడే ప్రత్యక్షంగా తాను చూశానని, 43 రకాల సేవలు అందించవచ్చని గుర్తుంచుకోవాలన్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర శ్రీనివాసరావు, బిజెపి నాయకులు నలబోలు విష్ణు, యార్లగడ్డ లెనిన్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు గుంటూరు సాంబ శివరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా తొలుతుగా, భారీ ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థులకు మందులు, బిస్కెట్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కొత్తపేట 17వ వార్డు విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలో విద్యార్థులకు పట్టణానికి చెందిన గజవల్లి వెంకట సుబ్బా రావు వెంకట సత్యమ్మ జ్ఞాపకార్థం తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా వారి కుమారులు గజవల్లి నాగ పవన్ కుమార్ ప్రసాదు రావు నాగ మునీశ్వరరావు మందులు, పెన్సిల్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ ప్రసాద్ రావు, టి.కోటేశ్వరరావు, ఎస్.నాగరాజు, ఎ.వీరాంజనేయులు పాల్గొన్నారు.

బ్రహ్మానందపురంలో జనసేన సమావేశం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర మెడికల్ సర్వీసస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు ఆధ్వర్యంలో బ్రహ్మానందపురం సిమెంట్ ఫ్యాక్టరీ ఏరియాలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు బావున్నారాయన, శేషగిరి, జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు కె.శంకర్, రమేష్, దినేష్, జాలగ కళ్యాణ్, వెంకట్, నాని, నానాజీ, మల్లేశ్వరరావు, నంద్యాల శ్రీనివాస్, చెన్నంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాపేర్లు ఆన్‌లైన్‌లో తొలగించండి..

విశాలాంధ్ర-యడ్లపాడు : గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లుగా మా పేర్లు ఆన్లైన్ చేశారని, అయితే స్థలాలను మాత్రం ఇవ్వలేదని, ఇప్పుడు దరఖాస్తు చేద్దామంటే ఆన్లైన్లో ఇచ్చినట్లుగా చూపిస్తోందని దయచేసి మా పేర్లు తొలగించాలని సోమవారం గ్రీవెన్సు లో యడ్లపాడు తహశీ ల్దార్ విజయశ్రీ కు బాధితులు అర్జీఇచ్చారు. యడ్లపాడు గ్రామానికి చెందిన దాదాపు 20 కుంబాలకు చెందిన మహిళలు ఇళ్ళ స్థలాలకు దరఖాస్తు చేసుకోవడానికి వీలు కలిపించి స్థలాలు మంజూరు చేయవలసిందిగా కోరారు. బి అంజలి,కె మాధురి,ఎం శిరీష, కామినేని సుబ్బాయమ్మ, దావల ప్రసన్న అర్జీ ఇచ్చారు.

ఘనంగా నాగులు మీరా జెండా పండుగ

విశాలాంధ్ర-తాడేపల్లి : సీతానగరం ప్రకాశం బ్యారేజీ వద్ద నాగుల్ మీరా జెండా పండుగ సోమవారం సాయంత్రం ఫిషర్ మాన్ అధ్యక్షులు సైకం మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాగులు మీరా జెండా ఎత్తటం జరుగుతుందని అన్నారు. మా తాతల కాలం నుంచి ఈ ఆచారం వస్తుందని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం నాగుల్ మీరా జెండాను ఎత్తటం జరుగుతుందని అన్నారు. మత్స్యకారులు సుఖసంతోషాలతో ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకం సురేష్, కోప్పనాతి శంకర్, నడకుదుటి లక్ష్మయ్య, పొనమాల వాసు, నడకుదిటి చంటి తదితరులు పాల్గొన్నారు.

కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా
రైతులకు సేవలందించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామీణ ప్రాంతాలలో రైతులకు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా సేవలందించే దిశగా ఛైర్‌పర్సన్, కమిటీలు పనిచేయాల్సిన అవసరం ఉందని శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు కోఆపరేటివ్ సొసైటీ నూతన కమిటీ ఛైర్‌పర్సన్ వేటుకూరి రత్నకుమార్, కమిటీ సభ్యులు కళ్ళం సుందర్ రామిరెడ్డి, బండి అప్పారావు ఆదివారం ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈనాటి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అమరావతి రాజధాని, పోలవరం పనులు చేపట్టి వేగవంతం చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అమలు చేస్తూ అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా 75 తాళ్లూరు కోఆపరేటివ్ సొసైటీకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఛైర్‌పర్సన్, కమిటీ సభ్యులు సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించి రైతులకు కావలసిన సబ్సిడీ ద్వారా ఎరువులు, విత్తనాలు క్రాప్ లోన్, గోల్డ్ లోన్లు ఇస్తూ సొసైటీని అభివృద్ధి చెందే విధంగా రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ముందుగా పెదకూరపాడు నుంచి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తాళ్లూరు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు కోఆపరేటివ్ సొసైటీ సీఓ శివకుమారి, నరేష్, కూటమి నేతలు అత్తిమల రమేష్, ఏటుకూరి బ్రహ్మయ్య, కిల్లర్ రాజన్ బాబు, వెన్న సాంబశివరెడ్డి, షేక్ నూర్జహాన్, వేగుంట రాణి, మద్దిరాల గంగాధర్, మల్లెల చలపతిరావు, గంటా రమేష్, గంట నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు షేక్ జానీ, నందిగం ఆశీర్వాదం, ఏపూరి నాగేశ్వరరావు, బెల్లంకొండ రాంగోపాల్‌రావు, గంగినేని లీలావతి తదితరులు పాల్గొన్నారు.

హెపటైటిస్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) హాస్పిటల్ నందు నర్సింగ్ విద్యార్థులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ సంయుక్తంగా హెపటైటిస్‌పై అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. గుంటూరు జీజీహెచ్ నుంచి శంకర్ విలాస్ ఫ్లైఓవర్ మీదుగా తిరిగి ఉమెన్స్ కాలేజీ, నాజ్ సెంటర్, రైల్వే స్టేషన్ మీదుగా ర్యాలీ జీజీహెచ్‌కు చేరింది. ఈ కార్యక్రమానికి గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వీ సుందరాచారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ, హెపటై టిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ నోడల్ స్టేట్ ఆఫీసర్ డాక్టర్ నీలిమా, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ హెచ్ఓడీ డాక్టర్ కవిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగూర్ బాషా, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ డాక్టర్ శివరామకృష్ణ ముఖ్య అతిధుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 2019 నుంచి ఇప్పటి వరకు సుమారు 50 వేల హెపటైటి స్-బి, హెపటైటిస్-సి పేషంట్లకు స్క్రీనింగ్ పరీక్షలు చేసి 50శాతం మందికి ఖరీదైన మందులతో ఉచితంగా వైద్య చేసినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగూర్ బాషా పేర్కొన్నారు. ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొని హెపటైటిస్-బి వ్యాక్సిన్ వేయించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, నర్సింగ్ సూపరింటెండెంట్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌లో స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ ఆర్థిక సౌజన్యంతో స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్యలు రిబ్బన్ కట్ చేసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ - హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కూడా కుదిరిందని సోమవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. డాక్టర్ పావులూరి సుబ్బారావుతో ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను సులభతరం చేయవచ్చునన్నారు. ప్రస్తుతం రక్షణ, అంతరిక్ష రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఇండస్ట్రీ-అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీ, అనంత్ టెక్నాలజీ లిమిటెడ్‌ల ప్రయోగశాలల మౌలిక వసతులు, ఇతర వసతులను పరస్పర అంగీకారంతో వినియోగించుకోవచ్చని చెప్పారు.

సీపీఐ నూతన నాయకత్వాన్ని సత్కరించిన ఆటో యూనియన్ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర 25వ మహాసభలో నగర కార్యదర్శిగా ఎన్నికైన ఆకిటి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, నగర కార్యవర్గ సభ్యులు మంగా శ్రీనివాసరావు, కౌన్సిల్ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు కూరాకుల రాంప్రసాద్, ఎండీ బాబర్‌లను గుంటూరు బీఆర్ స్టేడియం ఆటో యూనియన్ స్టాండ్ నాయకులు గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో సోమవారం ఘనంగా సత్కరించారు. పూలమాలలు, దుశ్శాలువాలతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా, కార్మిక, ఆటో డ్రైవర్ల సమస్యలపై కలిసికట్టుగా ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాండ్ యూనియన్ కార్యదర్శి షేక్ గఫార్, ఉపాధ్యక్షుడు ఎం.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మెదడు, నరాలకు వైద్య సేవలు

విశాలాంధ్ర-తాడికొండ : ఆర్‌హెచ్‌సీ ఆధ్వర్యంలో ఇక నుంచి మెదడు, నరాలకు సంబంధించిన వ్యాధులకు వైద్య సేవలను అందిస్తామని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరచారి సోమవారం తెలిపారు. పై వ్యాధులకు సంబంధించి ఉదయం 9:30 గంటల నుంచి ఒంటి గంట వరకు సూపర్ స్పెషాలిటీ వైద్యులు వైద్య సేవలు అందిస్తారని రోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తక్షణమే జారీ చేయాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : కౌలు రైతులకు తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని తద్వారా పంట రుణాలు అందించాలని గుంటూరు జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి జగన్నాథం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ప్రత్తిపాడు గ్రామంలో కౌలు రైతులను వెంట బెట్టుకుని గ్రామ సచివాలయంలో వీఆర్‌ఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏప్రిల్ మొదటి వారం నుంచే కౌలు గుర్తింపు కార్డులు జారీ చేసే వారని కానీ ఈ సంవత్సరం జూన్ మొదటి వారంలో కార్డుల జారీ ప్రారంభించారని దీనివల్ల కౌలు రైతులు గుర్తింపు కార్డులు సకాలంలో పొందలేకపోయారన్నారు. గుర్తింపు కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, జి.రవి, వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ : సుపరిపాలన.... తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ సోమవారం రావెల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి వివిధ పథకాల గురించి ఇంటింటికి తిరిగి వివరించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేశారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్మినేని రామచంద్ర రావు, దగ్గుమల్లి శ్రీనివాసరావు, పల్లా కోటేశ్వరరావు, పున్నారావు, లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంగళగిరి పట్టణంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు స్థానిక టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్ మాట్లాడుతూ ప్రజల వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎం సహాయనిధి ఉపయోగపడుతోందని అన్నారు. కారంపూడి అంకమ్మరావు, రంగిశెట్టి నరేంద్ర, కాశీన కొండలు, సైయినాథం శ్రీనివాసరావు, ఫణిదపు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB

I, **PRAMILA** mother of No: **15212205X**, Rank: **HAV**, **Sankara Rao Konuri**, **ARTY** records, R/o. D.No.8-115, Bhiminenivaripalem Vill, Medikonduru Mdl, Guntur Dist, Andhra Pradesh - 522438, have changed my name from **PRAMILA** to **KONURI PRAMILA** and my correct date of birth is **01-01-1964** but not 01-07-1964 vide affidavit dated 28-07-2025 before the Notary. Henceforth I will be called as **KONURI PRAMILA (DOB: 01-01-1964)** for all purposes.

CHANGE OF NAME & DOB

I, **RAMESH** father of No: **15212205X**, Rank: **HAV**, **Sankara Rao Konuri**, **ARTY** records, R/o. D.No.8-115, Bhiminenivaripalem Vill, Medikonduru Mdl, Guntur Dist, Andhra Pradesh - 522438, have changed my name from **RAMESH** to **KONURI RAMESH** and my correct date of birth is **01-01-1951** but not 01-07-1958 vide affidavit dated 28-07-2025 before the Notary. Henceforth I will be called as **KONURI RAMESH (DOB: 01-01-1951)** for all purposes.

గుంటూరు నగరపాలక సంస్థ

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఇ.టి.నెం.30/2025-26 **తేది: 26-7-2025**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండరు పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండరు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి.నెం.	- **30/2025-26**
మొత్తం పనుల సంఖ్య	- **03**
అంచనా మొత్తం	- **3,25,00,000/-**
పనుల వివరములు	- రోడ్లు, కాలువలు, పైప్‌లైన్లు మరియు ఇతర పనులు
టెండరు బిడ్ కనపడు తేది	- 26-07-2025 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది	- 05-08-2025 సా॥ 03:00 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	- 05-08-2025 సా॥ 3:30 గం॥లకు

కమిషనర్,
నగరపాలక సంస్థ, గుంటూరు

CHANGE OF NAME

I, **THAMBI JOSHAP** (Old Name), S/o. **KOCHERLA PEDDA SOWRI SWAMY**, Resident of Door No: 14-51, Mutluru Village, Vatticherukuru Mandal, Guntur District - 522212, Andhra Pradesh. I have changed my name from **THAMBI JOSHAP** to **KOCHERLA THAMBI JOSEPH** (New Name). Hereafter my name is known as **KOCHERLA THAMBI JOSEPH** (New Name).

CHANGE OF NAME

I, **SHAIK MAIMANA SAAHI** (Old Name), W/o. **SYED ILIYAS**, D/o. **SHAIK MAHABOOB JOHNY** Resident of Door No: 17-2-33, 5th Lane Last, Anandapet, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name from **SHAIK MAIMANA SAAHI** to **SYED MAIMUNA** (New Name). Hereafter my name is known as **SYED MAIMUNA** (New Name).

CHANGE OF NAME

I, Soniya Mutha(Old Name), W/o. Kapil Kumar Mutha, R/o.22-10-132, RekapalliVari Street, Chowtra Guntur-522003, Guntur District, Andhra Pradesh, Hence I have Changed my Name to Sonia Devi (New Name) here after my Name is Known as Sonia Devi(New name).

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుసిటీ, 3/2 విద్యానగర్, సాయి హోమ్స్, 4వ అంతస్తు కాపురస్తులు కె.వి.సెబాస్టియన్, S/o. కె.జె.వర్కె గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని డి.03-03-2012న విక్రయ దస్తావేజు నెం.2174/2012 యస్.ఆర్.ఓ. నల్లపాడు ద్వారా State Bank of India, RASMECCC & SARC, Guntur rep. by its authorized **signatories** వారి వద్ద నుండి క్రయం పొంది సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.12334/1981ను జిరాక్స్ కొరకు వెళుచుండగా పోయినది. సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు కొరకు ఎంత వెతికిననూ,విచారించిననూ దొరికియుండలేదని, ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేయవలసిందిగా కోరుచున్నాము. అంతేగాక షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టుజప్తులు, ఇతర లావాదేవీలు, అగ్రిమెంట్లు వగైరా వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 8 రోజుల లోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. గడువు లోగా ఎట్టి క్లయిములు రానియెడల నిష్చేచి ఆస్తిగా భావించబడును.

షెడ్యూలు:గుంటూరు డి., నల్లపాడు సబ్.డి., గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటి, కృష్ణనగర్ ఏరియాకు చెందిన నల్లపాడు గ్రామ డి.నెం.36రు, విస్తీర్ణం య.11-06సెంట్లు మింజుమలె చ.గ.200లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు.తూర్పు:** శింగంపల్లి హనుమంతరావు గారి ప్రహరీగోడ హద్దు, అ.36లు, **దక్షిణం:**అ.30లు వెడల్పు గల రోడ్డు హద్దు,అ.50లు,**పడమర:**కొండూరి సంపూర్ణమ్మ గారి స్థలం హద్దు, అ.36లు,**ఉత్తరం:**మానికొండ నరసింహారావు గారి స్థలం హద్దు, అ.50.లు.

వాకా ఇందిర ప్రియ నాగ దర్శిని, అడ్వకేట్,
జె.కె.సి. కాలేజీరోడ్డు, గుంటూరు సిటీ, సెల్: 8074094461

BEFORE THE ARBITRATOR, NORTH AND SOUTH CHENNAI CHIT FUND CASES COURT, GROUND FLOOR, INTEGRATED BUILDING OF COMMERCIAL TAXES AND REGISTRATION DEPARTMENT, ANIMAL HUSBANDRY COMPLEX, ANNASALAL, NANDANAM, CHENNAI-600035.

ARC No. 135/2025

Margadarsi Chits Private Limited Represented by its Foreman D.No.13-A, III Floor, Kaashyap Enclave, Velachery Main Road, Velachery, Chennai-600 042.
....Disptutant

1.Mr.B.Ramachandra Rao,(S/o.Mr.B.Tirupataiah) D1
Add 1: Proprietor M/s.Sri Lakshmi Traders, Room No.4, II-Floor, Vanadurga Complex, Back side of Petrol Bunk, Patnam Bazar, Guntur - 522 003, Andhra Pradesh State.
Add 2: Flat No. 101, Sri Sai Sahasra Residency, Ankireddypalem Road, Challavaripalem, Nallapadu-522 001, Guntur, Andhra Pradesh State.
2. Mr.B.Anjaneyulu, (S/o.Mr.B. Tirupataiah) D2
Add 1: Door No.3-6, Near Poleramma Temple. Nallapadu Post-522 005, Guntur Rural, Guntur, Andhra Pradesh State.
Add 2: Proprietor, M/s.Sri. Lakshmi Ganesh Cotton Traders, C/o. Valien Cotton Mill, No.78/1, Khamma Seshaiah Ground, Etukuru Road, Guntur-522 003, Andhra Pradesh State.
3. Mr.B.Srinivasa Rao, (S/o.Mr.B.Kondalu)-D7
Add 1: Door No.25-16-125/2, 1-Lane, Mahatma Gandhi Nagar, G.T.Road, Guntur-522 004, Andhra Pradesh State.
Add 2: Proprietor, M/s. Vijaya Durga Exports, No.25-16-125/2, 1-Lane, Mahathma Gandhi Nagar, G.T.Road, Guntur-522 004, Andhra Pradesh State.
.....Opponents

Please take notice that the FORM XVII petition filed against you and the hearing filed to recover the balance due along with the interest amount of **Rs.49,61,635.00** to the plaintiff company and the above said Hon'ble Chit Fund Court ordered notice to you returnable by **28.08.2025** at **11.00 A.M.** Please be present on that date in aforesaid Court or this case will be decided exparte against you.

ARBITRATOR NORTH AND SOUTH CHENNAI CHIT FUND CASES COURT,NANDANAM, CHENNAI-600 035

నేటి సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-మాచర్ల: ఈ నెల 29న పట్టణంలో జరిగే సీపీఐ ఏరియా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక సీపీఐ కామ్రేడ్ వీరా స్వామి భవనంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడే పార్టీ సీపీఐ అన్నారు. కమ్యూనిస్టుల ఉద్యమాల ఫలితంగా ఎంతో మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలతోపాటు ఇండ్లు నిర్మించి కాలనీల ఏర్పాటు జరిగిందన్నారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు హాజరవుతారన్నారు. రైల్వే గేటు నుంచి వందలాది మంది కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు అభిమానులతో ర్యాలీ ప్రారంభమై సీపీఐ కార్యాలయం వరకూ సాగుతుందన్నారు. అనంతరం రైల్వే రోడ్డులోని రామాలయంలో మహాసభలనుద్దేశించి ప్రసంగం ఉంటుందన్నారు. కార్మికులు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జస్టిస్ లావు నాగేశ్వరరావు పర్యటన

విశాలాంధ్ర-పెదనందిపాడు : నేడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు మండలంలో పర్యటించనున్నారు. మండల పరిధిలోని నాగులపాడు గ్రామానికి 30 సంవత్సరాలు సర్పంచ్‌గా సేవలందించి గ్రామాభివృద్ధికి పాటుపడిన స్వర్గీయ ఆళ్ల రాఘవయ్య విగ్రహాన్ని ఆయన ప్రారంభించనున్నారు. అనంతరం పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) మాజీ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి వారి స్నేహితుల సహకారంతో రూ.13 లక్షల పైచిలుకు రూపాయలతో బాపయ్య చౌదరి తల్లిదండ్రులు నూతి సుబ్బారావు, సీతాదేవిల పేరుతో నిర్మించిన భోజనశాలను ఆయన ప్రారంభించనున్నారు.

లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్



విశాలాంధ్ర-పొన్నూరు: మున్సిపల్ పరిధిలోని లేఔట్స్, ప్లాట్లు కలిగిన డెవలపర్స్, యజమానులు ఏపీ లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం 2020 ప్రకారం జూన్ 30, 2025 ముందు రిజిస్టర్ కాబడిన ప్లాట్లను క్రమబద్ధీకరిస్తున్నట్లు సోమవారం పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. 10,14శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలను పీనలైజేషన్ ఛార్జీలతో చెల్లించాలని పేర్కొన్నారు. జీయో జారీ చేసిన జులై 27, 2025 నుండి 90 రోజులలోపు లేఔట్ల, ప్లాట్లకు క్రమబద్ధీకరణ చేసుకొనుటకు కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ పేర్కొన్నారు.

అనూష మృతిపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరులోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో మరణించిన తోరటి అనూష మరణం సహజ మరణం కాదని ఒక పథకం ప్రకారం హత్య చేసి సహజ మరణంగా చిత్రీకరించిన ఆమె భర్తను, అతనికి సహకరించిన వారిపై హత్య నేరం పై కేసు నమోదు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ భార్గవ తేజకి అనూష తల్లి సామ్రాజ్యం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు నెలలుగా న్యాయం చేయమని ఇటు రెవిన్యూ వారిని అటు పోలీసు వారిని వేడుకుంటున్నా కనీసం మాతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం ఎవరు చేయట్లేదని వాపోయారు. వైద్య నిపుణుల కమిటీ అభిప్రాయం ప్రకారం అనూష మరణం నివారించలేనిదిగా అభిప్రాయపడటం జరిగిందని డీఎస్పీకి తెలియజేశారు. కానీ గుంటూరువారితోట యూపీహెచ్‌సీ ఆశ వర్కర్ ను పిలిచి వాస్తవాలు విచారించలేదని గతంలో ఈ మరణం పై ఆశ వర్కర్, అనూష భర్తల ఫోన్ ఆడియో రికార్డు లను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఆర్‌డీజీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నూరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నగర కమిషనర్‌ను కోరిన కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. ఈ మేరకు గుంటూరు నగరపాలక సంస్థ సమస్యల పరిష్కార వేదికలో సోమవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులును కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ బదిలీ కార్మికులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, వారిని ఆప్కాస్‌లో పూర్తి కాలపు వర్కర్లతో పాటు నమోదు చేయాలని అన్నారు. రేషనైజేషన్ పేరుతో నగరంలో వివిధ డివిజన్లకు మార్పు చేసిన కార్మికులను వారి నివాసాలకు దగ్గరలో ఉన్న డివిజన్లకు మార్చాలని కోరారు. అలాగే చనిపోయిన కార్మికుల పిల్లలకు పనులు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు పీఆర్సీ, ఇంక్రిమెంట్లు, బట్టలు, టవల్స్, కుట్టుకూలి, సబ్బులు తదితరులు వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పర్మినెంట్ వారితో పాటు ఆప్కాస్ వర్కర్లకు కూడా బట్టలు, సబ్బులు, టవల్స్ తదితరాలు ఇవ్వాలని కోరగా స్పందించిన కమిషనర్ ఆప్కాస్ వర్కర్లకు పర్మినెంట్ కార్మికులతోపాటు సబ్బులు, టవల్స్, నూనెలు తదితరాలు ఇస్తామని, ఆయా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చనిపోతుల వెంకట్రావు, కోశాధికారి కోటి వీరాంజనేయులు, సహాయ కార్యదర్శి బట్టు సద్గుణరావు, మంగమ్మ, బాలమ్మ, పూర్ణ, మిర్యాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించండి

విశాలాంధ్ర-ఈపూరు : గ్రామీణ వ్యవస్థ పట్టుగా ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి కనిపిస్తుంది. పల్లెసీమలు బాగుంటేనే రాష్ట్ర, దేశ ప్రగతి బాగుంటుంది. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అంటూ చెబుతుంటే.. వినడానికి సొంపుగానే ఉంటుంది. నాడు గాంధీజీ కలలుగన్నట్లుగా పచ్చగా కనిపించిన పల్లెలు మళ్లీ వెనక్కి వెళుతున్నాయి. గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇచ్చుకోలేని దుస్థితి రావడం దురదృష్టకరం. ఒకటి కాదు రెండు కాదు పది నెలల తరబడి జీతం ఇవ్వకుంటే వారు ఏం తినాలి. ఎలా పని చేయాలి. చిన్న కుటుంబాలు నెలకు జీతం వస్తేనే నడిచేది కష్టం. కార్మికులకు వచ్చే చిన్నపాటి జీతాలు ఇవ్వకపోవడం దారుణం. ఇక నెలల కొద్ది రాకుంటే వారి కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. పెండింగ్ జీతాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు సోమవారం మండల కేంద్రమైన ఈపూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద సీపీఐ మండల కార్యదర్శి ఊట్ల రామారావుతో కలిసి నిరసన తెలిపారు. ఊట్ల రామారావు మాట్లాడుతూ ఒకటో తారీకున జీతం చెల్లిస్తున్నామని ప్రభుత్వం ఒకవైపు చెబుతుందని, పారిశుధ్య కార్మికులకు మాత్రం నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం, ఆందోళన చేసిన తర్వాతనే వారికి జీతాలు చెల్లించడం ఆనవాయితీగా మారిందని, పారిశుద్ధ్య కార్మికులకు కేవలం రూ.6 వేలు మాత్రమే చెల్లించడం అన్యాయమని, వీరికి రూ.18 వేలు జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి మండల సీపీఐ కార్యదర్శి పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెదకాకాని : రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) పిలుపుమేరకు పెదకాకాని మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు 2006 సంవత్సరం నుంచి 2019 సంవత్సరం వరకు గత ప్రభుత్వాలు సంక్షేమ ఫలాలు అందించాయన్నారు. 2019లో అధికారం చేపట్టిన జగన్ ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ జీఓ 1214ను ప్రవేశపెట్టి, బోర్డులోని నిధులు ప్రభుత్వ అవసరాలకు వాడుకొని సుమారు 46 వేల క్లైములకు నిధులు మంజూరు చేయకపోవడం వలన కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇసుక రేటు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం వలన చేతినిండా పనిలేక సంవత్సరాల పాటు కార్మికులు అర్థాకలితో అల్లాడిపోవటం జరిగిందన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి జీఓ 1214ను రద్దు చేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి పెండింగ్‌లో ఉన్న క్లైములకు పరిష్కారం జరిగే విధమైన చర్యలు చేపట్టి కార్మికులకు 12 రకాల సౌకర్యాలు అందించడంతో పాటు కొత్త గుర్తింపు కార్డులు ఇచ్చి పాత కార్డులను రెన్యువల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.రంగారెడ్డి, విఠల్‌రెడ్డి, మండల కార్యదర్శి ఒగ్గు కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు బొట్టు శ్రీనివాసరావు, కట్టెబోయిన శ్రీనివాసరావు, షేక్ రఫీ, రామిశెట్టి శ్రీనివాసరావు, రామారావు, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-పెదకాకాని : కౌలు రైతుల సంఘం పిలుపుమేరకు సోమవారం పెదకాకాని గ్రామ సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తి అవుతున్నప్పటికీ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ పెట్టడం లేదన్నారు. కౌలు గుర్తింపు కార్డు లేకపోవడం వలన పంట రుణాలు పంటల బీమా పథకం రైతులకు వర్తించటం లేదన్నారు. (ఈ) పంట నమోదు కూడా జరిగే అవకాశం లేదన్నారు. భవిష్యత్తులో ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం అందుతుందని గ్యారెంటీ లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పంటలు అమ్ముకోవడానికి వెసులుబాటు ఉండదన్నారు. ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయినప్పుడు అందించే ఇన్‌పుట్ సబ్సిడీ పంటల నష్టపరిహారం కౌలు రైతులకు అందకుండా పోతుందన్నారు. కాబట్టి తక్షణమే కౌలు రైతులను ఆదుకోవడానికి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం సమగ్రమైన కౌలు చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని, గ్రామ సభల్లోనే నేరుగా కౌలు రైతులను గుర్తించి కార్డులు జారీ చేయాలని, దేవాదాయ ధర్మాదాయ, ట్రస్ట్ భూములను సాగు చేసుకుంటున్న వారికి కౌలు అగ్రిమెంట్ ప్రకారం గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. గుర్తింపు కార్డులు పొందిన ప్రతి రైతుకు యజమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా సాగు చేస్తున్న భూమి దామాష బట్టి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలను దృష్టిలో పెట్టుకుని రూ.2 లక్షలు వరకు హామీలేని రుణాలు ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు పొందిన భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి రూ.20 వేలు పెట్టుబడి సాయం తక్షణమే అందించాలన్నారు. ప్రతి ఏటా పెరుగుతున్న కౌలు రేట్లు నియంత్రించేందుకు ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. దురదృష్టవశాత్తు ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు ఎటువంటి సర్టిఫికెట్లతో సంబంధం లేకుండా పంచనామాలు పరిగణలోకి తీసుకొని వారం రోజుల్లో రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, విఠల్ రెడ్డి, బొట్టు శ్రీనివాసరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, రామారావు పాల్గొన్నారు.

ఆరోగ్య బీమా విషయంలో వృద్ధుల అనాసక్తి

- ఎల్ వీపీఈఐ లాన్సెట్ పరిశోధనలో వెల్లడి

విశాలాంధ్ర-విజయవాడ : ఆరోగ్య బీమా పొందేందుకు వృద్ధులు తగినంత శ్రద్ధ చూపించడం లేదని, వృద్ధులలో బీమా తీసుకోవడం చాల తక్కువగా ఉందని, క్యాటరాక్ట్ చికిత్స తర్వాత బీమా లేకపోవడం వలన దృశ్య మాన్యత తగుతుందని, బీమా తీసుకోవడం వలన కంటి సంరక్షణ నాణ్యత పెరుగుతుందని లాన్సెట్ అధ్యయన ప్రధాన రచయిత, ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కన్సల్టెంట్ నేత్ర వైద్యులు డాక్టర్ బ్రిజేష్ టక్కర్, మరో అధ్యయన రచయిత డాక్టర్ రాజ్ నారాయణ్ పేర్కొన్నారు. ఈ మేరకు విడుదల చేసిన లాన్సెట్ పరిశోధన ఫలితాల పై వారు మాట్లాడుతూ భారత దేశంలో క్యాటరాక్ట్ (కంటి శుక్లాలు) శస్త్ర చికిత్స చేయించుకున్న ప్రతి 20 మంది వృద్ధులలో కేవలం ముగ్గురు మాత్రమే ఆరోగ్య బీమా కలిగి ఉన్నట్లు ప్రముఖ వైద్య పత్రిక లాన్సెట్ పరిశోధన వెల్లడించిందన్నారు. ఆరోగ్య బీమా తగినంత కవరేజ్ ఉన్నప్పుడు మాత్రమే మెరుగైన చికిత్సలు ద్వారా మంచి దృష్టి ఫలితాలను అందించుటకు వీలవుతుందని తమ అధ్యయనం తెలుపుతుందన్నారు. ఇటీవల ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకం కవరేజ్ ఉన్నప్పటికీ 80 ఏళ్ళు పైబడిన వారు బీమా తీసుకోవటంలో అశ్రద్ధ కనపరుస్తున్నట్లు ఈ అధ్యయనం వెల్లడించినదన్నారు. ఈ అధ్యయనం 70 ఏళ్ళు పైబడిన సాధారణ క్యాటరాక్ట్ శస్త్రచికిత్స చేయించుకున్న దేశంలోని నాలుగు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక) నిర్వహించగా 38,387 మంది రోగులలో కేవలం 16.07 శాతం మంది మాత్రమే ఏదో ఒక రకమైన బీమా కవరేజ్ కలిగి ఉన్నట్లు గుర్తించటం జరిగిందన్నారు. ఈ బీమా కవరేజ్ కూడ వయసు పెరిగే కొలది తగ్గుతున్నాదని, ఈ లాన్సెట్ పత్రిక పరిశోధనలో వృద్ధులకు తగినంత ఆరోగ్య బీమా సదుపాయములు లేవని, వయసు పెరిగే కొలది బీమా పొందటంలో అసమానతలు చోటు చేసుకుంటున్నాయని వెల్లడయినట్టు చెప్పారు. ఇప్పటి వరకు ఉన్న బీమా విధానాలు అందుబాటులో లేనివిగా, భరించలేనివిగా మరియు అప్రయోజనకర మైనవిగా వృద్ధులు భావిస్తున్నారన్నారు. ఇంకనూ అన్ని వయసులు కల స్త్రీలతో పోలిస్తే వృద్ధులైన పురుషులు అధిక బీమా తీసుకోవటం లింగ అసమానతను సుచిస్తున్నట్లు పేర్కొన్నాదన్నారు. ఆయుష్మాన్ వంటి ప్రభుత్వ పథకాలు ప్రవేశ పెట్టటం ద్వారా బీమా తీసుకోవడాన్ని గణనీయంగా పెంచాయని, ఇది ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వ విధానం యొక్క సానుకులతను ప్రదర్శించటమే కాక నిరంతర బీమా కవరేజ్ కి నిదర్శనం అన్నారు. క్యాటరాక్ట్ చికిత్స తర్వాత మెరుగైన దృశ్య ఫలితాలు బీమా కవరేజ్ పైన ఆధారపడి ఉంటాయని, ప్రైవేట్ బీమా రోగులతో పోలిస్తే ప్రభుత్వ బీమా తీసుకున్న రోగులు చికిత్స కోసం అనుమతి రావటం కోసం కొద్దిరోజులు వేచి ఉండాల్సిన సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు.

ఫ్రెష్ బస్ ఎలక్ట్రిక్ బస్సులలో స్లీపర్ సదుపాయం

విశాలాంధ్ర-విజయవాడ: గత మాసం జూన్ లో ఫ్రెష్ బస్ వారు విశాఖపట్నం -విజయవాడ-గుంటూరు మధ్యన సీటింగ్ సౌకర్యంతో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశ పెట్టారు. ప్రయాణికుల సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని ఈరోజు ఫ్రెష్ బస్ వారు ఎలక్ట్రిక్ వాహనాలను స్లీపర్ సదుపాయంతో ఆవిష్కరించారు. ఫ్రెష్ బస్ సుదీర్ఘ ప్రయాణాలకు కాస్త విరామంగా మిడ్ పాయింట్ ఏర్పాటుచేస్తుంది. విశాఖపట్నం -విజయవాడ-గుంటూరు ఫ్రెష్ బస్ నకు రాజమండ్రి వద్ద మిడ్ పాయింట్ ఏర్పాటుచేసి అక్కడ ప్రయాణికులకు రుచికరమైన తాజా ఆహారం మరియు శుభ్రమైన వాష్ రూమ్ సదుపాయం కలిగిస్తున్నది. ఈ ఇంటర్ సిటీ ఫ్రెష్ బస్ ఆవిష్కరణ ప్రయాణికుల ఆలోచనలకు అనుగుణంగా వారికి నిరంతర సేవలు అందించుటను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం -విజయవాడ-గుంటూరు మధ్యన ఎలక్ట్రిక్ స్లీపర్ బస్సును ప్రవేశపెట్టటం తమకు చాల సంతోషంగా ఉంది అన్నారు ఫ్రెష్ బస్ వ్యవస్థాపకులు, సీఈఓ సుధాకర్ చిర్రా. ఈ కీలకమైన మార్గంలో సుదూర ప్రయాణాలు మరింత సౌకర్యంగా ప్రయాణికులు కొనసాగించుటకు ఈ స్లీపర్ సదుపాయం కలిగించుట ద్వారా ఫ్రెష్ బస్ మరో ముందడుగు వేసింది అన్నారు.

విజయవాడలో హియరింగ్ ఎయిడ్ సెంటర్ యూనిట్ 'హియర్ జోన్' ప్రారంభం

- రెక్సన్ తో కలిసి విజయవాడలో ఇంటరాక్టివ్ కాన్సెప్ట్ స్టోర్ ప్రారంభం

- వినికిడి సమస్యలు ఉన్న బాధితులకు ఏకైక పరిష్కార వేదికగా హియర్ జోన్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: హియరింగ్ క్లినిక్ లకు సంబంధించి ప్రముఖ నెట్వర్క్ అయినటువంటి డబ్ల్యూ ఎస్ ఆడియాలజీ ఆధ్వర్యంలో ప్రఖ్యాత విశ్వసనీయ బ్రాండ్ రెక్సన్ తో కలిసి విజయవాడ, ఎల్లూర్ రోడ్ లో, విజయ టాకీస్ దగ్గర అధునాతన హియరింగ్ సెంటర్ "హియర్ జోన్" ను ప్రారంభించారు. ఈ ఆధునిక హియరింగ్ ఎయిడ్ సెంటర్ యూనిట్ సౌకర్యం ఆడియోమెట్రీ, టిమ్పానోమెట్రీ, హియరింగ్ ఎయిడ్ ట్రయల్ తో పాటు ఫిట్టింగ్, ప్రోగ్రామింగ్, సర్వీసింగ్ వంటి ప్రత్యేక సేవలను అందిస్తోందన్నారు. వీటిని వివిధ రకాల ఉపకరణాలతో పాటు సమగ్రమైన ఆడియోలాజికల్ సేవలను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హియర్ జోన్ ఎం డి కె. గణేష్ మాట్లాడుతూ "హియర్ జోన్‌లో మేము కేవలం ఒక క్లినిక్‌గా మాత్రమే కాకుండా విభిన్న సేవలతో ముందుకు వెళ్తామన్నారు. మా సేవలను విజయవాడలోనే కాకుండా అంతకు మించి హియరింగ్ కేర్ గమ్యస్థానంగా మార్చాలని నిబద్ధతతో కృషి చేస్తున్నామని" తెలిపారు. డబ్ల్యూ ఎస్ ఆడియాలజీ ఇండియా సీ ఈ ఓ, మేనేజింగ్ డైరెక్టర్ అవినాష్ పవార్ తన ఆలోచనలను పంచుకుంటూ... "వినికిడి లోపం నేడు ప్రజల్లో అత్యంత సాధారణ ఇంద్రియ లోటుగా మారిందన్నారు. ఈ రెక్సన్ స్టోర్ ప్రారంభంతో, వినికిడి పరికరాల గురించిన అంచనాలను తిరిగి రూపొందించేలా విజయవాడ ప్రజలు చర్య తీసుకునేలా కార్యాచరణా రూపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాము" అని పేర్కొన్నారు.

గాజాలో అన్నార్తులకు అండగా ఉండాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఇజ్రాయెల్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, పాలస్తీనా భూభాగాల ఆక్రమణ, గాజాలో అమాయక ప్రజలపై జరుగుతున్న సామూహిక హత్యాకాండ మాటలకు అందటం లేదని తక్షణం స్పందించి అక్కడ శాంతి నెలకొనే విధంగా అన్ని దేశాలు కృషి చేయాలని అలాగే ప్రధాని మోదీ తక్షణం స్పందించాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) ఆంధ్రప్రదేశ్ జోన్ కన్వీనర్ మునీర్ అహ్మద్, జమాఅతే ఇస్లామీహింద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ కరీముద్దీన్ డిమాండ్ చేశారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ దాడుల్లో ముఖ్యంగా పిల్లలు, మహిళలు బలు అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ పౌర సమాజం నుంచీ విరామంకు, న్యాయానికి మద్దతుగా ప్రబలంగా పిలుపులు వస్తున్నా, భారతదేశం సహా అనేక ప్రభుత్వాలు ఇప్పటికీ మానవతా విలువలపై స్థిరంగా నిలబడలేకపోతున్నాయి అన్నారు. పాలస్తీనా వ్యతిరేకంగా సాగుతున్న దేమన విధానాలపై భారత్ చారిత్రకంగా ఎప్పటినుంచో చెప్పుకుంటున్న మద్దతుని అధికారికంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిచ్చుక శ్రీనివాస్, జనసాహితి అధ్యక్షులు దివి కుమార్, ఆమీర్ సొహెద్, జి. రోహిత్, అక్బర్ బాషా, రవి చంద్ర ముషాహిద్ టైగ్, మునీర్ అహ్మద్, అబ్దుర్ రఖీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ చైతన్య ఐఐటీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ: శ్రీ చైతన్య ఐఐటీ దే స్కాలర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు మన కళ్యాణమండపంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను శ్రీ చైతన్య విద్యా సంస్థల కార్యనిర్వాహక ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో శ్రీ చైతన్య ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని, రాబోవు రోజుల్లో మరెన్నో మైలు రాళ్ళను నెలకొల్పి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని తెలిపారు. తొలుత మెయిన్స్ , అడ్వాన్స్‌లో ఉత్తీర్ణులై నీట్, ఐఐటీలతో సీట్లు , వివిధ ఆటల పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్, ఏజీఎం పి రామకృష్ణ, డీన్ వి రామ శ్రీనివాస్, ప్రిన్సిపాల్, ఇత విభాగాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ నుంచి సజ్ నా మేరా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్, బ్రాండ్ ఫ్లాగ్ షిప్యూజిక్ ఐపీ యూనివర్సల్ మ్యూజిక్ గ్రూప్ సహకారంతో, రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ ఒరిజినల్స్ ద్వారా తాజా శ్రేణితో తిరిగి వచ్చింది. మెలోడీ, హిప్-హాప్ ను మిశ్రమం చేసే విలక్షణమైన ఫార్మాట్ ఇది. పెహలే జైసీ బాత్ నహీ, హుడీ, మొహబ్బత్, ఇంతిహాన్ వంటి ట్రాక్స్ తో విజయవంతంగా నడిచిన, ఈ ప్లాట్ఫాం ఇప్పుడు ఈ సీజన్ లో నీతి మోహన్, పాంథర్, రావాటర్ నటించిన తమ రెండవ ఒరిజినల్ సజనా మేరాను ప్రారంభించింది. అత్యంత ఉత్సాహవంతమైన ఆన్-గ్రౌండ్ అనుభవాలతో గత మూడేళ్లకు పైగా వివిధ యువ కేంద్రాలు అంతటా ప్రేక్షకులను ఆకర్షించిన తరువాత, రాయల్ స్టాగ్బూమ్ బాక్స్ తమ రెండవ సీజన్ లో బూమ్ బాక్స్ ఒరిజినల్స్ తో మళ్లీ వచ్చింది. ఈ సౌండ్ ట్రాక్స్ బ్రాండ్ స్ఫూర్తి లివింగ్ ఇట్ లార్జ్ ను సంబరం చేస్తుంది. ఈ సౌండ్ ట్రాక్ ఆధునిక ప్రేమ సంబరం, వ్యక్తీకరణ, సాహసం, లోతుగా వ్యక్తిగతమైనది. సజ్నా మేరా అభిరుచి, భావోద్వేగాల మధ్యఆకర్షణీయమైన పరస్పర సంబంధాన్ని గ్రహించింది. దీనిలో మెలోడీ హిప్-హాప్ ను సరికొత్త విధానంలో కలిసింది. ఈ ట్రాక్ జనరలేషన్ లార్జ్ ను నిర్వచించే కనక్షన్స్ రకం గురించి మాట్లాడుతూ, వాస్తవమైన, తాజా, పూర్తి భావాలతో నిండింది.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం : గోవర్ధన్

చల్లపల్లిలో ముమ్మరంగా సుపరిపాలనలో తొలిఅడుగు

విశాలాంధ్ర-చల్లపల్లి : ఐదేళ్ల విధ్వంస పాలనకు చరమగీతం పాడుతూ కూటమికి అఖండ విజయాన్ని అందించిన ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిచేసి అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. చల్లపల్లి పడమరవీధిలో 73వ బూత్లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోవర్ధన్ టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రధాని మోదీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆకాంక్షలకు మించి కష్టపడుతున్నారనీ, రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధిని సాధిస్తూ, పెట్టుబడుల ఆకర్షణ, పేదరిక నిర్మూలన కోసం శ్రమిస్తున్నారని తెలిపారు.మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, టీడీపీ నేతలు రావి చిట్టి, మోర్ల ప్రసాద్, కొడాలి మురళి, షేక్ నబీఘోరీ, తాతా ప్రదీప్, కంతేటి నళిని, షేక్ సిలార్, షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

మైక్రోసాఫ్ట్ ప్రాజెక్టు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మైక్రోసాఫ్ట్ మద్దతుతో డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సమన్వయంతో అమలు కానున్న ప్రాజెక్ట్ ప్రారంభ సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ఉద్యాన అధికారులు, గ్రామ ఉద్యా సహాయకులు, స్థానిక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వారి ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి దారుల సంఘాలు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ నుండి వేముల కమలాకర్ ప్రసంగిస్తూ డిజిటల్ గ్రీన్ చేపడుతున్న కార్యక్రమాలపై ఉద్యాన శాఖతో కొనసాగుతున్న భాగస్వామ్యంపై అవగాహన కలిగించారు. ముఖ్యంగా ఫార్మర్ చాట్ అనే అప్లికేషన్ ను ప్రాధాన్యంగా వినియోగించనున్నట్లు, ఈ యాప్ ద్వారా రైతులకు కృత్రిమ మేధస్సు ఆధారిత సలహాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. వాతావరణ సమాచారం, మార్కెట్ సమాచారం, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపై సలహాలు ఇందులో ఉంటాయని, ఈ ప్రాజెక్టు లక్ష్యం మొత్తం 5 వేల మంది రైతులను చేర్చుకోవడమని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఉద్యానాధికారి జ్యోతి మాట్లాడుతూ ఫార్మర్ చాట్ యాప్ వినియోగాన్ను రైతులు ప్రోత్సహించాలని, అనేక మంది రైతులను ఈ యాప్ లో నమోదు చేయించాలని సూచించారు. రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని, శాఖతో సమన్వయం పెంచి రైతులు మరియు ఉద్యాన శాఖల మధ్య వారధిగా పనిచేయాలని కోరారు. రైతులందరూ ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతులకు డిజిటల్ పరిజ్ఞానంతో నూతన దిశలో సాగు చేయడానికి మైలురాయిగా నిలిచిందని పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు.

అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే అర్జీలను పారదర్శకంగా, జవాబు దారితనంతో నిర్దిష్టమైన స్పష్టతతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

192 అర్జీల నమోదు ....

రెవెన్యూ శాఖకు సంబంధించి 60, విద్య 34, పోలీస్ శాఖకు 17, ఎంఏయుడి 12, అటవీ 10, పంచాయతీరాజ్ 9, సర్వే 8, పౌరసరఫరాలు 7, హెల్త్ 6, బిసి కార్పొరేషన్ 3, ఉపాధి కల్పన 3, మార్కెటింగ్ 3, ఏపిసిపిడిసిఎల్ 2, డిఆర్డిఏ 2, మత్స్య 2, ఇంటర్మీడియేట్ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, వ్యవసాయం, ఏపిఎస్ఆర్టిసి, ఏపిఎస్డబ్ల్యూఆర్ఇఐఎస్, విభిన్న ప్రతిభావంతులు, డ్వామా, జలవనరులు, ఎల్డిఎం, ఆర్డబ్ల్యూఎస్, సోషల్ వెల్ఫేర్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం కు సంబంధించిన ఒక్కో అర్జీతో కలిపి మొత్తం 192 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్డీఏ పీడీ ఏఎన్వి నాంచారరావు, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-పెడన: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో 16, 13, 14 వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్లో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెండా దగ్గర ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రికలు పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయం సమీపంలో గౌరీ మాస్టర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాగిత మొక్కలు నాటారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎవిఐఎస్ఆర్ ప్రసాద్ (గౌరి మాస్టర్)6 వ సచివాలయానికి వాటర్ ప్యూరి పై ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా సచివాలయ సిబ్బందికి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ఈ రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని స్వర్ణాంధ్ర దిశగా చేయడానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం వార్డు ప్రజలు జోగి శ్రీను ఇంటి దగ్గర నుండి సోము వెంకటరత్నం ఇంటి వరకు డ్రైనేజీ మరియు కల్వర్టు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం, మాజీ వైస్ చైర్మన్ పూల బాబు, టిడిపి అధ్యక్షుడు శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, అయూబ్ ఖాన్, అగ్నికుల క్షత్రియ సొసైటీ ప్రెసిడెంట్ బొడ్డు. తాతయ్య వార్డు ఇన్చార్జిలు , కమ్మగంటి వెంకటేశ్వరరావు, పరస జితేంద్ర, వెలికట్ల ప్రసాద్,వీణం. శ్రీనివాస్ తమ్మా. భీమయ్య, కుర్షీద్ బేగం, సీనియర్ కార్యకర్త సులేమాన్ దాదా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వైద్యసాయం కోసం రూ.41 వేలు వితరణ

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కేబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో పేద బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 41 వేలు అందజేసారు. జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామానికి చెందిన 11 సంవత్సరాల బాలుడు ఎస్.హేమంత్ వీరేంద్ర బ్రెయిన్ ట్యూమర్, బోన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. పేదరికం కారణంగా వైద్యఖర్చుల కోసం ఇబ్బందిపడుతున్న హేమంత్ తల్లిదండ్రులు జోజిబాబు, జ్యోతి కె.బి.ఎన్. కళాశాలను ఆశ్రయించగా, ఎన్.ఎస్.ఎస్. విభాగం పక్షాన అతడికి ఆర్థిక సహాయం అందించారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, ఫైన్ కాలేజీ ప్రిన్సిపాల్ టి.నరేంద్ర, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.సాంబశివరావు, శాంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

దీపికా పదుకొనేతో 'ది డిఫరెన్స్ ఈజ్ డైసన్' క్యాంపెయిన్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ డైసన్, తన డైసన్ బ్యూటీ అంబాసిడర్ దీపికా పదుకొనేతో కలిసి తన కొత్త 'ది డిఫరెన్స్ ఈజ్ డైసన్' క్యాంపెయిన్ను ప్రారంభించామని ప్రకటించింది. ఈ క్యాంపెయిన్ ద్వారా, అన్ని జుట్టు రకాల వ్యక్తులను ప్రత్యేకమైన సెల్ఫ్- ఎక్స్ప్రెషన్ ప్రభావాన్ని ఆస్వాదించమని, హీట్ డ్యామేజ్ లేకుండా పరిపూర్ణంగా స్టైల్ చేసుకున్న జుట్టును సాధించమని డైసన్ ఆహ్వానిస్తోంది. ఇది డైసన్ బ్యూటీ శ్రేణిని నిర్వచించే బహుముఖ ప్రజ్ఞను, పనితీరును హైలైట్ చేస్తూ, వినూత్న సాంకేతికతతో శిరోజాల ఆరోగ్యం పట్ల నిబద్ధతను డైసన్ పునరుద్ఘాటిస్తుంది.

ఎరువుల వినియోగం పై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-పెడన : ప్రకృతి, వ్యవసాయం, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగంపై పెడన మార్కెట్ యార్డులో డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో పెడన, మచిలీపట్నం, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను గ్రామ వ్యవసాయ సహాయకులకు, రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు పురుగుమందులు విచక్షణారహితంగా వాడడం వలన నేల, గాలి, నీటి కాలుష్యంతో పాటు సాగు ఖర్చులు పెరిగి రైతుకు నికర ఆదాయం తగ్గిపోయింది అన్నారు. కావున ప్రస్తుత పరిస్థితులపై రైతులు అవగాహన కలిగి ఉండి రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గించి సిఫారసు మేరకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. మచిలీపట్నం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం రమాదేవి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు కే శ్రీనివాస్, ఘంటసాల సైంటిస్ట్ రేవతి, పెడన మండల వ్యవసాయ శాఖ అధికారిని సజ్జా. జెన్నీ, గూడూరు వ్యవసాయ శాఖ అధికారి జి శివ రామకృష్ణ, కృత్తివెన్ను వ్యవసాయ శాఖ అధికారి మధు కిరణ్, ఐదు మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు

కురగల్లులో ఇరువర్గాల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి మండలం కురగల్లు గ్రామంలో సోమవారం ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరు వర్గాలకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ఓ వ్యక్తి తలకు బలమైన గాయం కాగా చికిత్స నిమి త్తం ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బాధితులు తెలిపిన సమాచారం ప్రకా రం వివరాల్లోకి వెళితే... బొర్రా శ్రీనివాసరావు, తోట రామారావుకు మధ్య గత కొంతకాలంగా ఇంటి నడకదారి విషయంలో వివాదం కొనసాగుతోంది. గ్రామంలో ఇరువురు ప్రక్క ప్రక్కన నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో సోమవారం ఇరువురికి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఘర్షణ తీవ్ర రూపం దాల్చడంతో తోట రామారావు అతని భార్య, తోట వెంకటేశ్వరరావులు కుటుం బ సభ్యులతో కలిసి బొర్రా శ్రీనివాసరావుపై దాడికి దిగారు. ఇంతలో శ్రీని వాసరావు కుమారులు బొర్రా శరత్ కలుగజేసుకొని, అడ్డు వెళ్లగా అతనిపై కూడా దాడికి పాల్పడ్డారు. ఈ ఘర్షణలో బొర్రా శ్రీనివాసరావు తలకు బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం ఎయిమ్స్ వైద్యశాలకు తరలించారు. ఈ విషయమై మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. ఇంటి నడక దారి విషయంలో గత కొంతకాలంగా శ్రీనివాసరావు, తోట రామారావులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంటుండగా, శ్రీనివాసరావుపై చీటికిమాటికి ప్రత్యర్థి వర్గం ఘర్షణకు దిగుతోందని బాధితులు తెలిపారు. అసభ్య పదజాలంతో దూషణకు దిగుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఘర్షణ తీవ్రరూపం దాల్చిన వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది.

జగన్‌ను కలిసిన డాక్టర్ చింతలపూడి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో సోమవారం కలిసిన డాక్టర్ చింతలపూడి తన కుమారుడు ఆరవ్ జన్మదినం సందర్భంగా అధినేత ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అధినేత జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం జరుపుకుంటున్న చింతలపూడి ఆరవ్‌ను ఆప్యాయంగా ముద్దాడి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందజేశారు. తన కుమారుడి జన్మదినంను పురస్కరించుకొని జగన్‌మోహన్ రెడ్డి తన ఆశీస్సులు అందించి ఆప్యాయంగా మాట్లాడటం ఎంతో సంతోషకరమని ఈ జన్మదినం సందర్భంగా తన కుమారుడికి అందిన ప్రత్యేక బహుమతిగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు.

ఫ్రెష్‌బస్ బస్సులలో స్లీపర్ సదుపాయం

విశాలాంధ్ర - గుంటూరు : గత మాసం జూన్‌లో ఫ్రెష్‌బస్ వారు విశాఖపట్నం -విజయవాడ-గుంటూరు మధ్యన సీటింగ్ సౌకర్యంతో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశ పెట్టారు. ప్రయాణికుల సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని ఈరోజు ఫ్రెష్ బస్ వారు ఎలక్ట్రిక్ వాహనాలను స్లీపర్ సదుపాయంతో ఆవిష్కరించారు. ఫ్రెష్ బస్ సుదీర్ఘ ప్రయాణాలకు కాస్త విరామమంగా మిడ్ పాయింట్ ఏర్పాటు చేస్తుంది. విశాఖపట్నం -విజయవాడ-గుంటూరు ఫ్రెష్ బస్‌కు రాజమండ్రి వద్ద మిడ్ పాయింట్ ఏర్పాటుచేసి అక్కడ ప్రయాణికులకు రుచికరమైన తాజా ఆహారం, శుభ్రమైన వాష్ రూమ్ సదుపాయం కలిగిస్తున్నది. ఈ ఇంటర్ సిటీ ఫ్రెష్ బస్ ఆవిష్కరణ ప్రయాణికుల ఆలోచనలకు అనుగుణంగా వారికి నిరంతర సేవలు అందించుటకు దృష్టిలో ఉంచు కుని విశాఖపట్నం -విజయవాడ-గుంటూరు మధ్యన ఎలక్ట్రిక్ స్లీపర్ బస్సును ప్రవేశపెట్టటం తమకు చాల సంతోషంగా ఉంది అన్నారు ఫ్రెష్ బస్ వ్యవస్థాపకులు, సీఈఓ సుధాకర్ చిర్రా. ఈ కీలకమైన మార్గంలో సుదూర ప్రయాణాలు మరింత సౌకర్యంగా ప్రయాణికులు కొనసాగించుటకు ఈ స్లీపర్ సదుపాయం కలిగించుట ద్వారా ఫ్రెష్ బస్ మరో ముందడుగు వేసిందన్నారు. ఈ ఫ్రెష్ బస్ స్లీపర్ ప్రయాణం అత్యంత పరిశుభ్రతను కలిగి ఉంటుందని, మార్గ మధ్యలో రాజమండ్రిలో ఆగినపుడు ప్రయాణికులకు తాజా వేడి భోజనం రుచి చూడటమే కాక విశ్రాంతి కూడ తీసుకోవచ్చునని ఆయన చెప్పారు. ఇది ఒక ప్రయాణంలా కాక చక్కని విహార యాత్ర అనుభూతి కలిగిస్తుంది అన్నారు.

నిర్మల ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి రూరల్ ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాలలో సోమవారం ప్రొడక్షన్/క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.హేమల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ఫార్మసీ కళాశాలల నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మలజ్యోతి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అరబిందో,ఎపిటోరియా ఫార్మా కంపెనీల ప్రతినిధులు ఎం.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ప్లేస్ మెంట్ ఆఫీసర్‌ప్రశాంతి, సమన్వయకర్తలు జోజిబాబు, భార్గవ్ గోపి పాల్గొన్నారు.

క్షేమం కొరవడిన సంక్షేమ హాస్టళ్లు

- ఎస్సీ, బీసీ కళాశాల విద్యార్థుల వసతి గృహాలను సందర్శించిన పానుగంటి చైతన్య

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : సంక్షేమ హాస్టళ్లలో క్షేమం కొరవడిందని వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆరోపించారు. నాడు జగన్ హయాంలో అన్ని వసతులతో అలరారిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన వసతిగృహాలు నేడు కూటమి పాలనలో సమస్యల వలయంలో కునారిల్లుతున్నాయని విమర్శించారు. బొద్దింకల భోజనం, కాళ్ళజెర్రి కర్రీ, బల్లుల సాంబారుతో పేద విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ పిలుపు మేరకు వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమం మొదలైంది. నాలుగు రోజుల పాటు విస్తృతంగా జరిగే ఈ కార్యక్రమం తొలిరోజైన సోమవారం గుంటూరు జిల్లా వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు సీహెచ్.వినోద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పానుగంటి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో తొలుత రాజాగారి తోటలోని బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్..తరువాత హయ్యర్ హాల్ కాంపౌండ్‌లోని ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ సందర్శించి అక్కడి సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేశారు. అనంతరం పానుగంటి చైతన్య మీడియాతో మాట్లా డుతూ రాష్ట్రంలో ఏ వసతి గృహం సందర్శించినా, నీళ్ళచారు, నేలపై నిద్ర, దోమల మోతతో విద్యా ర్థుల అవస్థ వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. పంపిణీకి నోచని దుప్పట్లు, దోమ తెరలు, కుళ్ళిన కూరగాయలతో వంట, పురుగుల పాలు, అందని కాస్మోటిక్ ఛార్జీలు వెరసి అన్ని హాస్టళ్లలో సమస్యలు తిష్ట వేసుకుని కూర్చున్న నేపథ్యంలో కూటమి ప్రభు త్వం మాత్రం కేవలం కల్లబొల్లి మాటలకే పరిమి తమై పేద విద్యార్థులకు ప్రత్యక్ష నరకాన్ని చవి చూపిస్తోందని మండిపడ్డారు. ఈ విషయంలో సాక్షాత్తూ రాష్ట్ర హైకోర్టు తప్పు పట్టినప్పటికీ కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 3878 ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లోని 6,35, 864 మంది విద్యార్థులు అనేక ఇక్కట్ల నడుమ చదువుపై శ్రద్ధ వహించలేక పోతున్నారని ఆవేదన చెందారు.

మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర - మంగళగిరి : మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, రూరల్ మండలానికి చెందిన 40 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు, శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. టీడీపీ ఎమ్మెస్సెస్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో 60 రోజుల శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలు లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మంత్రి లోకేష్ స్త్రీ శక్తి ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన పునాది వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వాసా పద్మ, గడ్డిపాటి అపర్ణ, సింహాద్రి బేబీ రాణి, అప్పల శాంతి, నైనాల లావణ్య, దివి లక్ష్మీ, ఎలమంచిలి పద్మజ, ఉడత లావణ్య పాల్గొన్నారు.

ఉన్నత స్థితిలో ఉన్న వారు సహకారం అందించాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: పేదరిక నిర్మూలన కోసం సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ-4 పథకాన్ని ప్రవేశపెట్టిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు ఎల్వీఆర్ క్లబ్ లో చార్టెడ్ అకౌంటెంట్స్‌తో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న చార్టెడ్ అకౌంటెంట్స్ పేదరిక నిర్మూలనకు సహాయసహకారాలు అందించాలని ఎమ్మెల్యే మాధవి విజ్ఞప్తి చేసారు. పీ4 కు మార్గదర్శులుగా మార్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. చార్టెడ్ అకౌంటెంట్స్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి తమ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, శివ, దామంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా జేఆర్ పుష్పరాజ్ వర్ధంతి

విశాలాంధ్ర-పెదకాకాని : టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, రాష్ట్ర ఆహార కమిషన్ మాజీ చైర్మన్ దివంగత జువ్వి గుంట్ల రత్న పుష్పరాజ్ (జే.ఆర్.పుష్పరాజ్)3వ వర్ధంతి పెదకాకాని మండలం టీడీపీ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం టీడీపీ కార్యాలయంలో పుష్పరాజ్ చిత్రపటానికి పూలు మాలలు వేసి పుష్పరాజ్ చేసిన సేవలను గుర్తు చేసుకొని పుష్పరాజ్‌కి ఘన నివాళులు అర్పించి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

జేకేసీ కాలేజీలో రోడ్డులో డివైడర్ కట్టింగును మూసివేయండి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక 41వ డివిజన్ జేకేసీ కాలేజీ రోడ్డులోని టానిక్ బార్ వద్ద ఉన్న డివైడర్ కట్‌ను మూ యించాలని కోరుతూ సోమవారం జీఎంసీ సమావేశ మందిరంలో జరిగిన పీజీ ఆర్ఎస్ కార్యక్ర మంలో నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు కు 41వ డివిజన్ కార్పొరేట్ స్మిత పద్మజా, డివిజన్ టీడీపీ ప్రెసిడెంట్ బుర్రి సురేష్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బార్ పరిధిలో గతంలో అనే క ప్రమాదాలు జరిగాయని, బార్ యాజమాన్యం అధికారులను ప్రలోభపెట్టి బార్ ఎదుట రోడ్డు కట్ పెట్టార న్నారు. బార్ ఎదురుగా డివైడర్ కట్ పెడితే బార్ పార్కింగ్ లోకి వెళ్ళటానికి రాంగ్ రూట్ వాడతారు. అలానే తాగినవారు ఇష్టానుసారంగా రోడ్డు క్రాస్ చేస్తారు. ఎన్నో ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు. వెంటనే బార్ వద్ద ఉన్న డివైడర్ కట్‌ను మూసి వేయించాలని కోరారు.

బాజీ బాబా దర్గాను అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని బాజీ బాబా దర్గాను సోమ వారం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ సందర్శించారు. వీరికి దర్గా ఈవో ఖాజా మస్తాన్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దర్గాకి రాష్ట్రం లోనే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని వారికి కావలసిన సౌకర్యాలు మనం కల్పించాలని ఇక్కడ అపరిశుభ్రంగా ఉంటే భక్తులు ఎవరు రారని దాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు పనిచేయాలని ఆదేశించారు. దర్గాకి ఆరు ఎకరాల స్థలము ఉంది కానీ ఏది ఎక్కడ ఉండాలో అక్కడ లేవు దాని వలన భక్తులకు అసౌకర్యం కలుగుతుందని గమ నించామన్నారు. మౌలిక వసతులు పరిస్థితి చాలా దారుణంగా ఉందని, దర్గాను రాబోయే ఉరుసు మహోత్సవంలోపు రూ.2 కోట్లతో పూర్తిగా రూపు రేఖలు మార్చేందుకు ప్లాన్ సిద్ధం చేసి పంపవలసిందిగా

అధికారులను ఆదేశించారు. విద్యలో మంచి ఉత్తీర్ణత సాధించిన మైనార్టీ విద్యార్థులకు కొంత మందిని ఎంపిక చేసి వారికి ఇంట ర్మీడియట్ కార్పొరేట్ స్థాయిలోఉచితవిద్యను అందించనున్నట్లు తెలిపారు.